# ఐక్య ఉపాధ్యాయ

UTF

సంపుటి 3 ★ సంచిక 8 ఆగష్టు 1977




## సుస్వాగతం

ఎవరువారు ఎవరువారు
పటురయాన వచ్చువారు ?
రణితోజ్వల గీతాల్లా
ప్రచలజ్జీమూతాల్లా
ఘన ఝుంఝూవాతాల్లా
ఉద్వేల తరంగాల్లా
ఉత్తేజ తురంగాల్లా
— నేల యీనినట్లు
ఒకే మహా ప్రవాహాలు!
యు. టి. యఫ్. నినాదాల
మారుమ్రోగు నివహాలు!
అరుగో ఖమ్మం మహాసభ
ప్రతినిధులు!
అరుగరుగో సమైక్య
పోరాటాల అతిరధులు!
రారండోయ్...రండోయ్...
రండి!
ఇదె...ఖమ్మం ఇచ్చే హార్దిక
స్వాగతం!
ఇదే....ప్రజాపోరాటాల
పోతుగడ్డ
సుస్వాగతం!!

రు. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక
The Largest Circulated Telugu Educational Monthly

# సంపాదక లేఖలు

## ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయునికిచ్చే (ముష్టి) అలవెన్సు

"ప్రధానోపాధ్యాయులు" అనగానే ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులే దృష్టికివస్తున్నారుగాని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దృష్టికిరాకపోవటం శోచనీయం. వారికికూడా పాఠశాలలకు చెందిన బాధ్యతలు అనేకం వున్నాయి. క్లర్కు-గాని అటెండరుగానిలేని స్థితిలో ఆ బాధ్యతలన్నింటిని వారే స్వయంగా నిర్వహించాల్సిన కర్తవ్యం ఉంది.

కాని వారికిచ్చే అలవెన్సు కడుహీనంగా ఉంది. ఇద్దరు టీచర్లుంటే రు2/-లు, ముగ్గురుంటే రు3/-లు, నల్గురుంటే రు4/-లు, ఐదుగురు ఆపైన ఉంటే రు5/-. (జి. ఓ. ఎం. ఎస్. నెం. 332 తేదీ 11-2-1966 ప్రకారం)

గత 15 ఏండ్లుగా పలుమార్లు వేతన సవరణలు జరిగినప్పటికీ ఈ దీనస్థితిలో మాత్రం మార్పు రాలేదు. బోధనా విషయాల్లో, పాలనావిషయాల్లో క్లిష్టమైన బాధ్యతల్ని నిర్వహిస్తున్న వీరి అలవెన్సుల పెంపుదలకు తోడ్పడవలసినదిగా ప్రభుత్వాన్ని, ఉపాధ్యాయ ప్రతినిధుల్ని, సంఘాన్ని కోరుతున్నాను.

— వి. వి. ప్రసాదరావు, యు.టి.యఫ్. కన్వీనర్,
ఎడపల్లి సమితిశాఖ, నిజామాబాద్ జిల్లా.

## సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని దీనావస్థ

పాఠశాలల్లో అష్టావధానం చేస్తూ, వివిధ సబ్జక్టులు బోధించే ఉపాధ్యాయులు సెకండరీ గ్రేడ్లు. వారికి ప్రమోషన్లు ఉండవు. మెర్జ్‌డ్ స్కేళ్ళ తర్వాత సెలక్షన్ గ్రేడ్ కూడా ఎత్తివేయ బడింది. ఇక ఆ టీచర్ ఏ ప్రోత్సాహం లేక అలాగే రిటైర్ కావల్సిందే। కాన సెలక్షన్ గ్రేడ్ అయినా పునరుద్ధరించి, వారికి 250—10—350—14—490 స్కేలును ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

— ఎం. శేషాచలపతి, జడ్.పి హెచ్.ఎస్.
ములకల చెరువు, మదనపల్లి తాలూకా,

— ఎస్. అనంతకుమార్, కార్యదర్శి, ఖమ్మంజిల్లాశాఖ

## నెలలతరబడి జీతాలు లేని స్థితి

ప. గో. జిల్లా పరిషత్‌కు అప్పగించబడిన శ్రీ చింతలపాటి ..పిరాజు ధర్మసంస్థల సిబ్బందికి మార్చి నెలనుండి జీతాలు లేవు. ఆ విషయంపై అధికారులకు జిల్లాసంఘం తరపున టెలిగ్రాంలు ఇవ్వటం, లెటర్లు పెట్టటం, డి. ఇ. ఓ. గారిని సంప్రదించటం జరిగింది.

జూలై 1 నుండి పరిషత్ కార్యదర్శిగారు ఈ విషయాన్ని రోజు విడిచి రోజు టెలిగ్రాంలు ఇస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం గ్రాంటు విడుదలచేయక తాత్సారం చూపుతోంది. దీనికి నా నిరసన తెల్పుతూ వెంటనే ప్రభుత్వం గ్రాంటువిడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

— ఎస్. ఆర్. పోలిసెట్టి, ప్రధాన కార్యదర్శి,
ప॥ గో॥ జిల్లా యు.టి.యఫ్. శాఖ.

## అప్‌గ్రేడు పోస్టులు

ఇటీవల ప్రభుత్వం సైన్సు, లెక్కలు బోధించుటకు 1030 అర్హతగల్గిన ఎస్ జి బి.టి. పోస్టుల్ని బి.యిడి. స్థాయికి పెంచుతూ ఉత్తర్వులిచ్చింది. అట్లే మరో 1792 పోస్టులను దశల వారీగా సోషల్ స్టడీస్ పోస్టుల్ని సైతం బి. యిడి. స్థాయికి పెంచటానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

పై పోస్టుల్ని భర్తీచేసేప్పుడు ఈ క్రింది విషయాలుకూడా దృష్టిలో వుంచుకొని ఉపాధ్యాయులందరికీ న్యాయం కలిగేట్టు చూడవలసిందిగా కోరుతున్నాను.

(1) బి. ఎ. బి. యిడి. అర్హతగల్గి రు320-580 స్కేలులో పనిచేస్తున్న గ్రేడ్ I భాషా పండితులకు (2) బి.యిడి. అర్హతగల్గి రు290-520 గ్రేడ్‌లో పనిచేస్తున్న జూనియర్ డిప్యూటీఇన్స్పెక్టర్లు, గ్రేడ్ II పండితులు, గ్రేడ్ I పి.యి.టి.లు. తదితరులకు (3) 250-430 గ్రేడ్‌లో పనిచేస్తున్న యస్.జి. , క్రాఫ్ట్, డ్రాయింగ్, పి.యి.టి. తదితరులకు ఆగ్రేడ్ సీనియారిటీనిబట్టి నియమిస్తే అందరికీ న్యాయం కల్గుతుంది.

యస్.జి బి.టి. పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయటం అంటే అదనంగా పోస్టుల్ని సృష్టించటమేగదా. అట్లేర్పడిన పోస్టులలో అర్హతగలవారందరిని వారిగ్రేడ్ సీనియారిటీ ప్రకారం ఆ పోస్టులు పొందటానికి నిబంధనలుకూడా అంగీకరిస్తాయి.

కాన ప్రభుత్వవారు అదనంగా సృష్టించబోవు బి. యిడి. పోస్టులలో అర్హులైన వారందరిని సమానంగా పరిగణించి, వారి గ్రేడ్ సీనియారిటీ ప్రకారం నియమించాలని కోరుతున్నాను.

— ఎస్. హజరత్ అలి, గవర్నమెంటు హైస్కూలు,
విజయపురిసౌత్.

IUV01A128

**IKYA UPADHYAYA**

Life Subscription 116-00
Yearly „ 10-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 3 ఆగస్టు 1977 సంచిక 8

## సంపాదకీయం

# పిలుపు

పిలుస్తోంది ... పిలుస్తోంది
అదే ఖమ్మం పిలుస్తోంది
తెలుగుసీమ పోతుగడ్డ
వెలుగుదారి చూపుటకై
రా రమ్మని పిలుస్తోంది.

'రాజమండ్రి' ఎలుగెత్తిన
సమైక్య సందేశం చాటుతు...
అమరజీవి చెన్నుపాటి
చిరస్వప్న వీణ మీటుతు...

ప్రాంతీయపు హద్దుదాటి
కేటగిరి అవధిదాటి
పిడితోపాధ్యాయులనందరిని
ఒక్కతాటి నడుపుతూ

అధ్యాపక హక్కులకై
అహరహమూ శ్రమియిస్తూ ...
వృత్తి గౌరవ, భద్రత,
సంక్షేమాల్ సాధిస్తూ ...

అధికారోన్మాదులను
అడుగడుగున ప్రతిఘటిస్తూ ...
అన్యాయం ... అక్రమాల
అవినీతుల నెదిరిస్తూ ...

నవభారత నిర్మాతల
నాణ్యత పెంపొందిస్తూ
సమైక్య వజ్రశక్తి
సానబడుతు ... సాగిపోతూ

పిలుస్తోంది ... పిలుస్తోంది !
అదే ఖమ్మం పిలుస్తోంది !

విద్యా విజ్ఞానాలే
వెన్నెల బాటలు మనకని ...
అజ్ఞానం ... అవిద్యలూ
ఆటంకాల్ ప్రగతికని ...

బానిస విద్యావిధాన
విషఛాయలు తొలగాలని ...
నిరక్షరాస్యత - నిరు ...
ద్యోగాల్ నిర్మూలించాలని ...

విద్య హక్కు ... పని హక్కు
ప్రతి మనిషికి ఉండాలని ...
పౌరసత్వ హక్కులన్ని
ప్రతి క్షణం కాపాడాలని ...

సామాజిక శ్రేయస్సే
మన అందరి శ్రేయస్సని ...
సమ సమాజ నిర్మాణమె
గమ్యమనీ ... రమ్యమనీ ...

దీనంగా ... హీనంగా
బ్రతకవద్దు ... గతకవద్దు
ధైర్యంతో స్థయిర్యంతో
పరభస గతి సాగుడనీ ...

వేవేల కరాల నెత్తి
వేవేలుగుల నింపుడనీ ...
కోటి కోట్ల గొంతులెత్తి
జయ శంఖం ఊదండనీ

పిలుస్తోంది ... పిలుస్తోంది
అదే ఖమ్మం పిలుస్తోంది
భుక్తి ... ముక్తి ... రక్తిగూర్ప
రా రమ్మని పిలుస్తోంది !

## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| కవరు పేజీ | రు. 300-00 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250-00 |
| లోపలి పూర్తి పేజీ | రు. 200-00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100-00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50-00 |

# కవితలు గేయాలు

## జేజేలు!

శ్రీ యం. మార్క్స్, రంగపూర్

చరిత్ర నగరం రాజమండ్రిలో
గల గల పారే గోదావరి తీరాన
చైతన్యాగ్నిచ్ఛటల తేజరిల్లుతూ
అవతరించింది ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
కాకతీయ గడ్డపై నాటింది యు.టి.యఫ్. ఝండా
రాయలసీమ కదిలింది రతనాల అండ
ముప్పేట వజ్రహారాల ముచ్చటగా కూర్చింది మాల
ఖమ్మం మహాసభలు జరుపుకొంటున్నదీ వేళ
సమస్యలపై పోరాటమే దాని మార్గం
సంఘటిత శక్తితో సాధించడమే దాని దుర్గం
నవభారత నిర్మాతల సృష్టి దాని కర్తవ్యం
సమ సమాజ నిర్మాణమే దాని ధ్యేయం
ఎండమావులు జూపి భ్రమలు గొల్పి
బడుగు బడి పంతుళ్ళ జేబులు కత్తిరించి
జేబులు నింపుకొనే స్వార్థపరుల
పైరవీ చిట్టి బాబుల ఫోజులిక సాగవు.
అధికారుల కనుసన్నల మెలిగే వినాయకుల
జలగ పిల్లల ఘోరాలిక మోగవు.
దుర్భర బర్బర అత్యవసర పరిస్థితికాలంలో
జంకు గొంకులేని మన పోరాటాలు
ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో వినూత్న కిరీటాలు!
బిగువుగా మా పిడికిళ్ళు బిగించి
పలుకుతున్నాము అందుకే మా జేజేలు!

నిజం కథ

## విడ్డూరం!

శ్రీ యస్. అనంతకుమార్

అది రెండు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఓ కుగ్రామం. ఆ వూరిలో ఓ బడి దానిలో ముగ్గురు టీచర్లు.

ఆరోజు విపరీత వర్షం. ఒడంతా ఒకటే వాన పిల్లలెవరూ రాలేదు. ముగ్గురు టీచర్లు వాన వెలిసేవాకా... పొడిగా ఉన్నచోట ముడుచుకు కూర్చున్నారు. ...చలిలో వణుకుతూ.

మధ్యలో కొంచెం తెరపి వచ్చింది. చలివదిలించుకోటానికి, హెడ్మాస్టర్ పర్మిషన్ అడిగి ప్రక్కజిల్లాలో ఉన్న బడ్డీ దుకాణానికి వెళ్ళేరు ... టీ నీళ్ళు చప్పరిద్దామనీ. అది అక్కడికి ఫర్లాంగుదూరంలో ఉంది ... రోడ్డు సెంటరులో.

సరిగ్గా ఆ సమయానికి బి.డి.ఓ. గారి జీప్ దూసుకు వచ్చింది. పిడుగులా ఉరికేడు ఆఫీసరు. రిజిష్టరు చూశాడు ముగ్గురు టీచర్లు హాజరు. ఉన్నది మాత్రం ఒక్కడు.

ఎంతటి అరాచకం? ఎంతటి క్రమ శిక్షణా రాహిత్యం?

—హుంకరించాడు ఆఫీసరు. చిందులు తొక్కేడు ... బురదలో.

'విధి నిర్వర్తించకుండా జిల్లా దాటి టీకి ఎందుకెళ్లారు? ఆ అధికారం వీళ్ళకెవళ్ళిచ్చారు?' జీప్‌లో కూర్చుని గబగబా ఛార్జి మెమొ జారీ చేశాడు.

విచిత్రమేమిటో తెలుసా?

ఆ చలి ... ఆ చీదర వదిలించుకోటానికి అతనికి 'టీ' కావల్సి వచ్చింది.

వెంటనే జీపు ప్రక్క జిల్లాలోకి దూకింది ... బడ్డీ దుకాణం దగరకి.

అది జీపాయె! దానిలో అధికారముండె!

దానికి హద్దెక్కడిది?

అల్ప ప్రాణులకే అన్ని హద్దులూ... సరిహద్దులూ!

## పేరిగాడి రాజ్యంలో....

— శ్రీ జి.వి. కృష్ణమూర్తి, బి.యస్.పి.
ఉలవపాడు సమితి

సమిధలు పట్టనిదే - సమాధానంరాదు!
పైసలు ముట్టనిదే - ఫయిళ్ళు కదలవు!
పడి పడి మొక్కులు చెల్లిస్తేనే
పడి పడి చిక్కులు తొలగుతాయి!
మడిగట్టుకు కూర్చుంటే
ముడి విప్పందాకా వేధిస్తారు!
కానీ ఇవ్వనిదే కానెత్తు పనిచేయరు!
పానీయమివ్వనిదే పల్లెత్తి పలుకరు!
- పేరిగాడి రాజ్యంలో
పరాభవాలు తగ్గాలంటే...
కాకా కాగడాలు దింపాలి!
బాకా భజంత్రీలు మానాలి!
ఐక్య సంఘటిత శక్తిజూపి
ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి!
అప్పుడే...
ఆ ఆటలు కట్టు!
అప్పుడే...
ఆ అహం గిట్టు!

## కర్తవ్యం

రచన: గుబ్బల సత్యనారాయణమూర్తి
ఎమ్.ఏ. బి. ఇడి

అంతరాల తెరలు చీల్చడానికి
కులమతాల కుడ్యాలు కూల్చడానికి,
వర్గభేదాల దుర్గాలను కాల్చడానికి,
విద్వేషాల గిరులను పేల్చడానికి,

# ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

# ద్వితీయ విద్యా మహా సభలు

ఖమ్మం జూబిలీహాలులో 1977 ఆగస్టు 17, 18 తేదీలు

# ఆహ్వానము

మహాశయులారా!

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ద్వితీయ విద్యా మహా సభలు, ఖమ్మం జూబిలీ హాలులో 1977 ఆగస్టు 17, 18 తేదీలలో జరుగనున్నాయి. ఆ సభల్లో కేంద్ర విద్యామంత్రి డాక్టరు పి.సి. చుందర్, రాష్ట్రవిద్యా మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు, అఖిలబెంగాల్ టీచర్సు అసోసియేషన్ అధ్యక్షులు, పశ్చిమ బెంగాల్ మాజీ విద్యామంత్రి శ్రీ సత్యప్రియ రాయ్, ఇతర రాష్ట్రాల ఉపాధ్యాయ నాయకులు, యూనివర్సిటీ వైస్‌ఛాన్సులర్లు, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పాల్గొంటారు. కాన తాము తప్పక పాల్గొని విద్యాసభల్ని జయప్రదం చేయ గోరుతున్నాము. ఇట్లు,

డా॥ వై. రాధాకృష్ణమూర్తి, అధ్యక్షులు

ఖమ్మం, ఎ. వెంకటస్వామి, కార్యదర్శి

1-8-77 ఆహ్వాన సంఘం

## కార్యక్రమము

### 17-8-77 బుధవారం

**ఉదయం 8 గంటలకు పతాకావిష్కరణ:**

జాతీయ పతాకం: శ్రీ యస్. బెనర్జీ, ఐ.ఏ.యస్. (జిల్లా కలెక్టరు, ఖమ్మం)

అధ్యాపకుడా! నీవు కర్తవు
నవసమాజ నిర్మాణ కర్తవు!
రాబోయే తరంలో
కలిగించు చైతన్య స్ఫూర్తి
వెలిగించు అభ్యుదయ జ్యోతి.
వారిని—
మతాతీత శక్తులుగా
కులాతీత వ్యక్తులుగా
అంతరాల వ్యతిరేకులుగా
దేశమాత శక్తులుగా
తీర్చిదిద్దు బాధ్యతనీది!
కదతొక్కే కర్తవున్నీవు!!

ఉపాధ్యాయ పతాకం: శ్రీ ఆర్. రాఘవయ్య, కార్యదర్శి, యు.టి.యఫ్.

**ఉదయం 8-30 గంటలకు ప్రారంభ మహాసభ:**

అధ్యక్షుడు: శ్రీ కె. నారాయణరావు, అధ్యక్షుడు, యు.టి.యఫ్.

స్వాగతోపన్యాసం; డా॥ వై. రాధాకృష్ణమూర్తి, అధ్యక్షులు, ఆహ్వానసంఘం

ప్రారంభోపన్యాసం: శ్రీ సత్యప్రియరాయ్, అధ్యక్షులు, ఎ.బి.టి.ఎ.

సందేశాలు: శ్రీ శివదాసమీనన్, (కార్యదర్శి: కేరళ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం)

శ్రీ భరత్‌రాం, యమ్.పి. (పంజాబ్ ఉపాధ్యాయసంఘ నాయకుడు)

శ్రీమతి రాధాలక్ష్మి, (తమిళనాడు ఉపాధ్యాయసంఘ నాయకురాలు)

శ్రీ గోకులానంద్ రాయ్, ప్రధాన కార్యదర్శి (బెంగాల్ ప్రైమరీ టీచర్సు అసోసియేషన్)

**ఉదయం 10-00 గంటలకు ప్రతినిధుల సభ**

ప్రారంభోపన్యాసం: శ్రీమతి అనిలా దేవి, కార్యదర్శి, ఎ.బి.టి.ఎ.

కార్యదర్శి నివేదిక: శ్రీ ఎ. వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి, యు.టి యఫ్.

పత్రికా నివేదిక: శ్రీ ఎం వెంకటరత్నం, ప్రధాన సంపాదకుడు, ఐక్యఉపాధ్యాయ

**12-00 గంటలనుండి 2-00 భోజనం, విశ్రాంతి**

**సా॥ 2-00 ఎడ్యుకేషనల్ సింపోజియం**

అధ్యక్షులు: శ్రీ యం. మాధవరావు, (యమ్. యల్. సి.)

ప్రారంభకులు: ప్రొఫెసర్ కె. వెంకట్రామయ్య, (వైస్‌ఛాన్సలర్, కాకతీయ యూనివర్సిటీ)

ఉపన్యాసకులు: శ్రీ వి. రామచంద్రన్ (డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్)

శ్రీ పి. సుందరయ్య, (పొలిట్‌బ్యూరో సభ్యులు, సి. పి. ఐ. (యమ్.)

విషయం : నేటి విద్యా సమస్యలు

శ్రీ గోపాలానంద్ రాయ్ ప్రధాన కార్యదర్శి,
(బెంగాల్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్)

శ్రీ వై. వి. సుబ్బారావు
(ప్రధాన కార్యదర్శి, ఆలిండియా ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్)

విషయం : 10+2+3

**సా॥ 5-00 గంటలకు ఊరేగింపు**

**రా॥ 8-00 గంటలకు వైజ్ఞానిక సభలు**

అధ్యక్షులు : శ్రీ పి. వి. సుబ్బరాజు, ఉపాధ్యక్షుడు, యు టి. యఫ్.

ప్రారంభకులు : డా॥ ఎ. వి. విఠల్, అధ్యక్షులు, ఆంధ్ర ప్రజానాట్యమండలి

ప్రదర్శనలు : పెండింగ్ ఫైల్ (నాటిక)
చెన్నుపాటి బుర్రకథ
బడుగు పంతులు (ఏకపాత్రాభినయం)
మానవుడు (నాటిక)
విచిత్ర వేషాలు

**రాత్రి 8-30 లకు ప్రతినిధుల సభ నివేదికలపై చర్చ-ఆమోదం**

## 18-8-77 గురువారం

తీర్మానాలు : శ్రీ యన్. శీతారామాచారి,
చర్చ – ఆమోదం (ఉపాధ్యక్షులు, యు.టి యఫ్.)

**ఉదయం 9-00 గంటలకు విద్యాగోష్టి**

అధ్యక్షులు : శ్రీ యం. జె. మాణిక్యారావు, (ఎం.ఎల్.సి.)

సన్మానపత్ర సమర్పణ : శ్రీ కె. నారాయణరావు, అధ్యక్షులు, యు.టి.యఫ్

ప్రారంభకులు : శ్రీ వి సి. చుందర్, కేంద్రవిద్యామంత్రి

ఉపన్యాసకులు : శ్రీ యం వి. కృష్ణారావు, రాష్ట్ర విద్యామంత్రి

శ్రీ సి యస్. శాస్త్రి, ఐ.ఎ యస్. విద్యాశాఖకార్యదర్శి

ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర యూనివర్శిటీ

విషయం : విద్యాబోధన - పాఠ్యగ్రంథాలు

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు
విషయం : విద్యావిధానంపై పత్రికల ప్రభావం

శ్రీ భరత్‌రాం, యం. పి.
విషయం : ఉపాధ్యాయులు - ఇతర బాధ్యతలు

శ్రీ సత్యప్రియరాయ్,
విషయం : ప్రత్యామ్నాయ విద్యావిధానం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య,
విషయం : మాతృ భాషలో విద్యాబోధన

**12-00 గంటలనుండి 2-00 భోజనాలు, విశ్రాంతి**

సాయంత్రం 2-00 గంటలకు ప్రతినిధులసభ
నిబంధనావళి-సవరణలు శ్రీ డి. రామిరెడ్డి
చర్చ - ఆమోదం (కార్యదర్శి యు టి. యఫ్)

**సాయంత్రం 4-00 నాల్గవనూతన కౌన్సిల్ సమావేశం**

నిర్వహణ : శ్రీ టి. లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు, యు టి. యఫ్.
రాష్ట్ర కార్యవర్గ, సంపాదకవర్గ ఎన్నికలు
బహుమతి ప్రదానం : జిల్లా విద్యాశాఖాధికారి, ఖమ్మం

**సాయంత్రం 5-00 గంటలకు బహిరంగ సభ**

అధ్యక్షులు : శ్రీ వై. రాధాకృష్ణమూర్తి, అధ్యక్షులు, ఆహ్వానసంఘం

ప్రారంభకులు : శ్రీ భరత్‌రాం, యం.పి.

ఉపన్యాసకులు : శ్రీ చేకూరి కాశయ్య, ఎం. ఎల్. ఏ.
శ్రీ రాజ రామనాథం, "
శ్రీ శివదాసమీనన్
శ్రీ పి. మధు, కార్యదర్శి, ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర శాఖ
శ్రీ సత్యప్రియరాయ్

**రాత్రి 8-00 గంటలకు వైజ్ఞానిక ప్రదర్శనలు**

మానవులొస్తున్నారు (నాటిక)
రిటైర్డ్ టీచర్ (ఏకపాత్రాభినయం)
నర్తనశాల (బుర్రకథ) శ్రీ నలాది భాస్కరరావు
ప్రజలే ప్రభువులు (నాటిక)
విచిత్ర వేషాలు

వందన సమర్పణ : శ్రీ వి. మల్లికార్జునరావు ప్రధాన కార్యదర్శి, యు టి.యఫ్. ఖమ్మంశాఖ

## ప్రతినిధులకు సూచనలు:

1. అందరూ డెలిగేటు ఫీజు రూ 5.00 లు చెల్లించాలి.
2. 16-8-77 ఉదయం 8 గంటలకు సబ్ కమిటీ, 10 గంటలకుకార్యవర్గం, మధ్యాహ్నం 2 గంటలకు 4వ నూతన జనరల్ కౌన్సిల్ సమావేశాలుఖమ్మం ఆహ్వాన సంఘ కార్యాలయంలో వుంటాయి. సభ్యులువిధిగా హాజరు కావాలి.
3. ప్రతినిధులకు ఉచిత భోజనవసతి సౌకర్యాలు చేయబడ్డాయి.
4. ఆగస్టు 16, 17, 18, 19 తేదీలు ఆన్ డ్యూటీకై కృషి చేస్తున్నాం. మహాసభకు హాజరయినవారికి అటెండెన్సు సర్టిఫికెట్సు యివ్వబడతాయి.

**సన్మానసభ :** చిత్తూరుజిల్లా, సత్యవేడు ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు శ్రీ జి. సూర్యనారాయణగారు పదవీ విరమణచేసిన సందర్భాన విద్యార్థులు, ఉపాధ్యాయులు పురప్రముఖులు 3-7-77న ఘనంగా సన్మానించారు.

**సూర్యాపేట సమితి :** 29-5-77 శ్రీ జయప్రకాశ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రవి శంకరవర్మ, కార్యవర్గ సభ్యులుగా సర్వశ్రీ డి. అరుణకుమార్. ఎ. వెంకటేశ్వర్లు, జి. రామచంద్రయ్యగార్లు ఎన్నుకోబడ్డారు.

# ప్రశ్నోత్తరాలు

**శ్రీ యం. విశ్వనాథం, రుద్రూరు, నిజామాబాద్ జిల్లా**

ప్రశ్న: దసరా లేక సంక్రాంతి శలవులతో కలిసి క్యాజువల్ శలవు మొత్తం 10 రోజులకు మించకుండా వాడుకొనవచ్చునని పత్రిక ద్వారా తెలిపినారు. మా ప్రధానోపాధ్యాయులు ఒప్పుకొనుటలేదు. అందుకుఆధారమైన ప్రభుత్వఉత్తర్వు నెంబరు తెలియజేయండి.

జవాబు: మన రాష్ట్ర ప్రభుత్వం, జి. ఓ యం. యస్. నెం. 749 ఎడ్యుకేషన్ తే. 31-7-1976 ద్వారా పాఠశాలల పని దినములు 240గా పెంచి, మిడ్ టరమ్, మరియు షార్టు వెకేషను శలవులు తగ్గించినపుడు, వాటిని టెర్మినల్ శలవులుగా పరిగణించుటకు అవకాశము లేని స్థితి యేర్పడింది ఈ ఈ మార్పుకనుగుణ్యంగా వాటినికలుపుకొని క్యాజువల్ శలవు 10 రోజులకు మించకుండా వాడుకొనవచ్చునని '76 అక్టోబరు సంచికలో తెల్పినాము. అయితే యిప్పుడు, యీమార్పురద్దయిపోయి పాత పద్ధతిలో టెర్మినల్ శలవులు పునరుద్ధరించబడినవి. అందువలన మీ పాఠశాల హెడ్మాష్టరు గారికి జి. ఓ. చూపి రిప్రజెంటు చేయవలసిన పరిస్థితి ఉదహరించారు.

**శ్రీ ఆర్. యస్. రావు, బాలాజీ నగర్, నెల్లూరు.**

ప్రశ్న : ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తూన్న ఒక ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీచేయబడుటకు అవకాశమిచ్చు ప్రభుత్వ ఉత్తరువు లున్నవా ? ఉన్నచో వాటి వివరము తెలియజేయండి. ఏ రీతిగా జిల్లా పరిషత్ సర్వీసులోనికి వెళ్ళవచ్చునో తెలియజేయండి.

జవాబు: అటువంటి ప్రభుత్వ ఉత్తరువులు యేమియును లేవు. జిల్లా పరిషత్ సర్వీసులోనికి వెళ్ళదలచిన ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాడైరక్టరు గారి యల్.డిస్. నెం. 2104-బి2/57 తే 10-2-53 నాటి ప్రొసీడింగ్సు లోని 'The manager is Competent to give Permission to a teacher working in the School to seek employment elsewhere' అనియున్న ఆదేశము మేరకు, ఆ పాఠశాల మేనేజిమెంటు పర్మిషనుతో, జీతనష్టం శలవుతో జిల్లా పరిషత్ సర్వీసులో చేరవచ్చును. ఈ ప్రొసీడింగ్సులోని The teacher who Leaves the school with the permission of the management and work elsewhere, will have his lien in the school for a period not exceeding two Years' అనియున్న ఆదేశము మేరకు, ఆ ఎయిడెడ్ పాఠశాల మేనేజిమెంటు రెండు సంవత్సరముల కాలము దాటకుండా లీను మంజూరు చేయవచ్చును.

**శ్రీ సిహెచ్. లక్ష్మయ్య, రెంట చింతల, గుంటూరుజిల్లా**

ప్రశ్న : ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ రిటైరు అయిన ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ యిస్తా ఏ.జి ఓ ప్రకారం యిస్తారో తెలియజెయండి;

జవాబు : యిస్తారు జి. ఓ. యం. యస్. నెం. 1132 ఎడ్యుకేషన్ (1) డిపార్టుమెంటు తే 16-11-1973 లోని ఆదేశముల మేరకు, తే 1-4-1973 న గాని, ఆ తదుపరిగాని రిటైరు అయిన ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 'గ్రాట్యుటీ' యిస్తారు, ఆ జి. ఓ. ను పరిశీలించండి.

ప్రశ్న : పెన్షనురూల్సు, గ్రాంట్సు-ఇన్-కోడ్‌లు ఎచ్చట లభ్యము కాగలవు ?

జవాబు : సూపరింటెండెంటు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ప్రెస్, హైదరాబాద్‌నకు వ్రాసిన లభ్యం కాగలవు.

**శ్రీ టి. జస్వంతరావు కోటగిరి, నిజామాబాద్‌జిల్లా**

ప్రశ్న:- వర్షాకాలములో స్కూలు ప్రారంభమైమునకు 10 నిమిషములకు ముందుగా వర్షము ప్రారంభమై, ఒక అరగంట పడినప్పుడు, రానిపిల్లలతో బడి నడుపవలయునా? పడుప గూడదా? శలవు ప్రకటించవచ్చునా? దీనికేదైనా జి.ఓ యున్నదా? తెలుపండి.

జవాబు :- హాజరైన విద్యార్థులు గణనీయమైనసంఖ్యలో యున్నప్పుడు పాఠశాలను నడుపవలెను విద్యార్థులు రాని పరిస్థితి ఏర్పడినప్పుడు హెడ్మాష్టరుగారు తనవిచక్షణను ఉపయోగించి జి.బి.యమ్.యస్. నెం. 308 ఎడ్యుకేషన్ తే.9-2-1970 లోని 2(3) క్రింద The heads of the schools are permitted to give discreclonary not exceeding three holidays in a school year for only local festival or other occations in the context - of local conditions; అనియున్నఆదేశము మేరకు, ఆ దినమును లేక అర్థ దినమును శలవుగా ప్రకటించవచ్చును.

---

**విస్సాకోడేరు సమితి:** సమితి శాఖ నూతన కౌన్సిల్ 26-4-77న శ్రీ కె. సూర్యనారాయణరాజుగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. యస్. పీటర్‌పాల్ సమర్పించిన నివేదికలు చర్చానంతరం ఆమోదించబడ్డాయి. పిదప శ్రీమతి ఎ. అనసూయగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. సూర్యనారాయణరాజు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ ఎం. నరసింహమూర్తి, బి. కృష్ణమూర్తి, పి. సూర్యనారాయణ, పి. ప్రకాశరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. యస్. పీటర్‌పాల్ కార్యదర్శులుగా సర్వశ్రీ యం. సత్యనారాయణరాజు, డి. శామ్యూల్, యస్. యస్. వెంకటేశ్వర్లు, కె. సత్యనారాయణ గార్లు ఎన్నుకోబడ్డారు. సెకండరీ పాఠశాలల నుండి కార్యవర్గ సభ్యులుగా పలువురిని ఎన్నుకోవడంతో ఉద్యమానికి కొత్త ఊపురావటం విశేషం.

9-7-77 న జరిగిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం మహాసభను జయప్రదంచేయాలని, కోరుకల్లుకమిటీ హైస్కూల్ టీచర్లకు సరిగా జీతాలందని దుస్థితిని పోగొట్టుటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆరువేల ఆదాయపరిమితి టీచర్లందరికీ వర్తింపచేయాలని వివిధ తీర్మానాలు చేశారు.




# ఇంక్రిమెంట్లు

**శ్రీ. బి. నరసింహారావు**

వేతన ప్రమాణము (పే స్కేలు) లన్నింటికి ఇంక్రిమెంటు ఉంటాయి. సాధారణంగా ఇంక్రిమెట్లు సంవత్సరానికి కొకసారి వస్తుంది. కొన్ని వేతన ప్రమాణాలలో రెండు సంవత్సరాల కొకసారి, కొన్నింటిలో ఆరు నెలల కొకసారి కూడా రావచ్చు. కాని అవి అసాధరణ సందర్భాలు. ఉద్యోగులు అనుభవంవల్ల పొందే సమర్థతకు, నైపుణ్యానికి ప్రతిఫలంగా వారికి ఇంక్రిమెంటు ఈయబడతాయి.

ఇంక్రిమెంట్లు వాటి సమయం వచ్చినప్పుడు, వాటంతట అవి ఏ ఆటంకం లేకుండా ఈయబడాలని ప్రాథమిక నియమాల (ఫండమెంటల్ రూల్స్) లోని 24 వ నియమం నిర్దేశిస్తున్నది. దాని ప్రకారం ఉద్యోగి చేసిన తప్పుకు తీసుకోబడిన క్రమశిక్షణాచర్య ఫలితంగా ఇచ్చిన శిక్షగా మాత్రమే ఇంక్రిమెంటు ఆపబడాలి తప్ప, ఇతర విధాలుగా ఉద్యోగి ఇంక్రిమెంట్లు ఆపబడే అవకాశం లేదు.

**ఇంక్రిమెంట్లు ఆపుదల :** ఇది రెండు రకాలుగా జరగవచ్చు. భవిష్యత్తులో వచ్చే ఇంక్రిమెంటుకు కూడా వర్తించే ఆపుదల మొదటిది. వర్తింపని ఆపుదల రెండవది

మొదటి విధంగా ఇంక్రిమెంటు ఆపబడినప్పుడు ఆ విషయం ఆపుదల ఉత్తర్వులో స్పష్టంగా పేర్కొనబడాలి. అలా పేర్కొనబడనప్పుడు భవిష్యత్తులోని ఇంక్రిమెంట్లకు ఏ ఆటంకం లేనట్లు మనం భావించాలి.

ఉదాహరణకు రు 320-580 స్కేలులో 1-3-75 న రు 432 వేతనంగావున్న ఒకఉద్యోగికి ఒకఇంక్రిమెంటు ఆపుతూ శిక్షవిధింపనుకొందాం. మొదటి విధంగా అంటే భవిష్యత్తులో వచ్చే ఇంక్రిమెంట్లకుకూడా వర్తించే విధంగా అతని ఇంక్రిమెంటు ఆపబడితే అతని పేస్కేలు మారేవరకు ఒకఇంక్రిమెంటు తక్కువవస్తూ వుంటుంది.

1-3-75 న అతని వేతన రు 432/-

1-3-76 న (ఇంక్రిమెంటురాదు) రు 432/-

1-3-77 న (ఇంక్రిమెంటు వస్తుంది) అప్పుడు వేతనం రు 446/-

1-3-78 న ఇంక్రిమెంటు వచ్చి రు 460/-

రెండవ విధంగా అంటే భవిష్యత్తులో ఇంక్రిమెంట్లకు వర్తింపని విధంగా అతని ఇంక్రిమెంటు ఆపబడితే, రెండు సంవత్సరాల తర్వాత అతనికి ఆపబడిన ఇంక్రిమెంటుతో కలుపుకొని రెండు ఇంక్రిమెంట్లు వస్తాయి.

ఉదా: 1-3-75న అతని వేతనం రు. 432/-

1-3-76న ఇంక్రిమెంటురాదు రు. 432/-

1-3-77న రెండు ఇంక్రిమెంట్లు వస్తాయి. అప్పుడు వేతనం రు. 460/-

—మొదటి పద్ధతివల్ల ఉద్యోగికి ఉద్యోగంచేసినంతవరకు ఆర్థికనష్టంవస్తుంది. రెండవదానివల్ల ఒక సంవత్సరం మాత్రమే ఆర్థికనష్టంవస్తుంది.

**తాత్కాలిక ఉద్యోగులు – ఇంక్రిమెంట్లు :**

తాత్కాలిక ఉద్యోగులకుకూడ ఇంక్రిమెంట్లకు అర్హత ఉంది. అయితే ట్రయినింగుగాని, డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌గాని ప్రొబేషన్ పూర్తికి షరతులుగా నిర్ణయింపబడినప్పుడు అవి పూర్తిచేసిన తర్వాతనే ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు ఈయబడతాయి.

**అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు, ఎడిషనల్ ఇంక్రిమెంట్లు :** కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు ఈ ఇంక్రిమెంట్లు ఈయబడవచ్చు. అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు భవిష్యత్తులో వచ్చే ఇంక్రిమెంటులో కలుస్తాయి. ఉదాహరణకు, మెడ్రస్ స్కేలు రాకపూర్వం బి. యి. డి స్కేలు రు 150-300 లలో మూడు ముందు ఇంక్రిమెంట్లు ఇచ్చేవాళ్ళు. ప్రారంభ వేతనం రు 150 లకు మూడు ముందు ఇంక్రిమెంట్లు రు 30/-లు కలిపి రు 180/-గా ఇచ్చేవారు. తర్వాత వచ్చే మూడు సంవత్సరాలలో వచ్చే ఇంక్రిమెంట్లు ముందుగానే కలిశాయి గాబట్టి అప్పటి బి. యి డి టీచర్లకు నాలుగు సంవత్సరాల తర్వాత గాని ఇంక్రిమెంటు కలసి వేతనం పెరిగేదికాదు.

అదనపు ఇంక్రిమెంట్లు భవిష్యత్తులోవచ్చే ఇంక్రిమెంట్లలో కలవవు. కుటుంబ సంక్షేమ ఆపరేషను చేయించుకున్న ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లుఇచ్చే సౌకర్యంఉంది.

**ఇంక్రిమెంట్లకుకలిసే సర్వీసు :** ఫండమెంటల్ రూల్స్ 26లో ఇంక్రిమెంట్లకుకలిసే సర్వీసు నిర్దేశింపబడింది. ఇంక్రిమెంట్ల లెక్కలోనికి ఆ పోస్టులో ఉద్యోగి సర్వీసు మొత్తం అసాధారణ శలవు (ఎక్స్‌ట్రార్డినరీ లీవు) తప్ప అన్నిరకాల శలవులతో కలుస్తుంది. జబ్బుపడిగాని, తన స్వాధీనంలోలేని ఇతర కారణాలవల్లగాని, శాస్త్రీయ సాంకేతి ఉన్నతాభ్యాసం కోసంగాని తీసుకొన్న అసాధారణ శలవుకూడా ఇంక్రిమెంటుకు కలుస్తుంది. అయితే శాస్త్రీయ, సాంకేతిక ఉన్నత విద్యకోసం అసాధారణ శలవు తీసుకున్నప్పుడు, ఇంక్రిమెంటులో ఆ శలవు కలపటానికి, శలవుతర్వాత కనీసం 5సం॥లు ఉద్యోగంచేస్తానని హామీఇవ్వాలని ఉంటుంది.

అతని పోస్టుకన్న తక్కువ వేతనంలేని పోస్టులన్నింటిలోని సర్వీసు ఉద్యోగికి ఇంక్రిమెంట్ల లెక్కలోకి వస్తుంది.

★

వ్యంగ్యరచన

# ఫేషన్ కౌన్సిల్ నూతన భాగోతం

—శ్రీ 'డబులెమ్మె'

అది ఊత్‌గుండా బూత్ బంగాళాలో ప్రబద్ధమైన అద్దాల హాలు.

అక్కడ ప్రారంభమయింది ఫేషన్ కౌన్సిల్ నూతన బాగోతం.

శ్రీ అక్రమాల అంజనేయులు అధ్యక్ష పీఠంమీద అమాంతం ఎగిరి కూర్చున్నారు. సభ కిచకిచలాడింది ఒక్కసారి ... ఆయన జారి కిందబడి మళ్ళీలేచి కూర్చొవటంచూసి.

శ్రీ ఊడిగం ఉమామహేశ్వరరావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.

'భారత దేశాన్ని ప్రగతి పథంవైపు పయనింపజేసిన "అత్యవసర పరిస్థితి, తొలగించినందుకు ఈ సమావేశం తమ ఘాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది"

—ఆ తీర్మానం చదవగానే అంతా లేచినిలబడి అయిదు నిమిషాలు అవురుమని ఏడ్చారు.

ఎక్కడనుంచి వచ్చినయ్యో రాసభాలు. ఊరకుక్కలు దానికి తమ గొంతుకూడా కలిపినాయ్.

ఓహ్... ఎంత విషాదం!

అధ్యక్షులవారు తొలిపల్కులు ప్రారంభించారు.

మిత్రులారా!

నేనూ బోరుమని మీతో పాటు ఏడవాలని ప్రయత్నం చేశాను. కాని ఎందుకో గొంతుదిగి రాలేదు. ఈ సమావేశం చాలా దుఃఖ పూరితమైనది. ఉత్తఛండాలమైనది. ఎందుకో తెలుసా? మనకు అత్యంత మిత్రుడు, ఆపద్బాంధవుడు రాబందుల రాఘవయ్య, మన యి. ఓ. ఎడ్యుకేషన్‌గార్ని ఈ రోజే కోర్టువారు సస్పెండ్ చేశారు. ఇది చాలా అన్యాయం. ఆయన చేసిన అపరాధాలేమిటి? ఇస్తే పుచ్చుకోవటంతప్పా? అర్థించటం కూడా ఓతెలివే! ఇంక్రిమెంట్లకు, అరియర్సుకు, బదిలీలకేగా ఆయన వసూళ్ళుచేసింది. కాకపోతే వాళ్ళబ్బాయి అన్నప్రాశనరోజునా ... అమ్మాయి పెళ్ళిరోజునా ... డాబా కట్టిన రోజునా... సత్యన్నారాయణ వ్రతం చేసిన రోజున... భక్తికొద్దీ మామూళ్ళు ఇచ్చామనుకోండి! అయితేమాత్రం అదేమైనా మారుతీకంపెనీ కుంభకోణమా? నగర్వాలా పద్మవ్యూహమా? తుర్క్‌మెన్ గేటు అత్యాచారమా? వాటి ముందు ఇదెంత? సముద్రంలో కాకిరెట్టంత?

ఏది ఏమయినా రాబందుగారు మన సచివుడు ... మన బంధువు ... మన ప్రాణం!

ప్రత్యర్థిసంఘం వాళ్ళే యీపని చేయించారు. అత్యవసర పరిస్థితిలో వాళ్ళ నాయకుడి ఉద్యోగం ఊడగొట్టించామని, నిర్బంధ రిటైర్‌మెంట్‌కు గురి చేశామని వాళ్ళ కార్యకర్తలందర్నీ తలోమూలకివిసిరేశామని వాళ్ళకోపం.

ఏ యి.ఓ. అయితే మాత్రం నోటికాడ కూడుకు అడ్డువస్తే ఊరుకొంటాడా? అహ... ఊరుకొంటాడా? అని.

ఆయనకు మాత్రం పరువులేదూ? లంచగొండి అని కరపత్రం వేస్తారా? పత్రిక నిండా ఛడామడా రాస్తారా? అందుకే లాయర్ని సంప్రదించి నోటీసు యిచ్చాడు.

మనలో మనమాట. ఆయన సంగతి మన సమితిలోదే ననుకున్నాను. మూడు సమితుల్లోనూ ఇదేగొడవట! అడ్డొచ్చిన వాళ్ళమీద దుడ్డుకర్ర సూత్రం ఉపయోగించాట్ట!

ఆ సాక్ష్యాలన్నీ తీసుకొచ్చారు ప్రత్యర్థులు.

కోర్టుదేముంది? కళ్ళుంటేగా? మనవాణ్ణి సస్పెండ్ చేసినట్టు తీర్పిచ్చింది. దాన్ని మనం ప్రతిఘటించాలి. దానికే యీ అత్యవసర సమావేశం.

సరే... రేపు మనకొత్తయి. ఓ. జాయిన్ అవుతాడట! ఆయనకు స్వాగతసభ ఏర్పాటుచేయాలి! లేకపోతే బుట్టలో వడేదెట్లా? కాన యీ నెల జీతంలో ప్రతి టీచర్‌నుండి పాతిక చొప్పున వసూళ్ళుచేయాలి. అలాగే మన ప్రత్యర్థి సంఘంవాళ్లు 'మహాసభలు' అని విరాళాలు అడుగుతున్నారట! నయాపైసా దొరకనీయకండి! ఇది నా ఆదేశం!—అంటూ సుదీర్ఘోపన్యాస మిచ్చి... రొప్పువచ్చి... అరడజను కోకాకోలాలు గటగటా తాగి... బ్‌వ్‌మని త్రేన్చాడు అధ్యక్షులవారు.

శ్రీ మోసాల మీరాసాహెబ్ లేచి తీర్మానాలు ప్రవేశపెట్టేడు.

—'ప్రత్యర్థి సంఘాలు విరాళాల వసూళ్ళు ప్రతిఘటించాలి!'

(ఆమోదం ... చప్పట్లు)

—'రాబందులవారి సస్పెన్షన్ రద్దుచేయాలి!'

(ఆమోదం ... చప్పట్లు)

—'మనవాళ్ళని మినహాయించి మిగతా వాళ్ళనుండి క్రొత్త -యి.ఓ, సన్మానానికి పాతిక ... పాతిక వసూలుచేయాలి!'

(ఆమోదం ... చప్పట్లు)

---

నల్గొండజిల్లా : జిల్లాకౌన్సిల్ సమావేశం శ్రీ కె. కృష్ణమూర్తిగారిఅధ్యక్షతన 24-7-77న మోతెలో జయప్రదంగా జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ కృషి నివేదికను, శ్రీ జయప్రతాపరెడ్డి (కార్యదర్శి) ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టేరు. నివేదికలపై చర్చల్లో దాదాపు 15మందిపాల్గొని ఉద్యమాభివృద్ధికి తగు సూచనల్ని చేశారు. నివేదికలు ఆమోదింపబడిన పిదప రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి ఖమ్మం మహాసభ ప్రాధాన్యతను వివరించారు.

శ్రీ యం. మాధవరావు (యమ్.యల్.సి) ఉపాధ్యాయ ప్రతినిధిగా తన శాసనమండలి కృషిని వివరించి, విద్యాబిల్లు స్వరూప స్వభావాలు మార్పులు చేర్పులు వివరించారు.

కుటుంబ సంక్షేమపథకం, పి.యఫ్. మొత్తాలను ఆయా మేనేజిమెంట్లు పాస్ బుక్కులు ప్రారంభించి వెంటనే వాటి ప్రతి ఉపాధ్యాయునికి అందించాలని, కుటుంబ సంక్షేమ పథకాన్ని రిటైర్ ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని జడ్ పి.లో ఇటీవల జరిగిన సెలక్షన్ గ్రేడ్ నిర్ణయాల్లోని అవకతవకల్ని సరిజేయాలని వివిధ తీర్మానాలు ఆమోదించిన పిదప అధ్యక్షులుగా శ్రీ పి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ వి. బంగారయ్య, కె. సోమిరెడ్డి, యమ్. నారాయణగార్లు ప్రధాన కార్యదర్శిగా శ్రీ పి.సత్యనారాయణ, కార్యదర్శులుగా శ్రీయుతులు డి. అరుణ్ కుమార్, ఏకనాధం, జె. జయప్రతాపరెడ్డి మరి 15 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొబడ్డారు. సభలో శ్రీ శివారెడ్డిగారు తమ పత్రిక జీవితచందాను ప్రకటించారు.



## నందిగామ సమితి ఉపాధ్యాయుల ఆమరణ నిరాహారదీక్ష విజయం

సమితిలో 1964 నుండి పేరుకొనివున్న సమస్యల పరిష్కారంపై ఎన్ని విధాల ప్రయత్నించినా అధికారులు పెడ చెవినిపెట్టిన కారణంగా గత్యంతరంలేని పరిస్థితిలో సమితిలో గల మూడు ఉపాధ్యాయ సంఘాలు సంయుక్త సంఘటనగా ఏర్పడి 5-7-77 న కృష్ణా జిల్లా కలెక్టరుగార్కి అమరణ నిరాహారదీక్ష నోటీసు ఇచ్చారు. దానిలో 22-7-77 లోగా సమస్యలు పరిష్కరింపనిచో ఆ మరునాటి నుండి సమితి ఆఫీసు ముందు దీక్ష కొనసాగింపగలమని పేర్కొన్నారు.

తరువాత జరిగినచర్చలో సమితి స్పెషల్ ఆఫీసర్ గారు బి.డి.ఓ.గారి లంచగొండితనంపై దర్యాప్తు జరిపించడానికిగాని సమితి టీచర్స్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొసైటీ పాలక వర్గాన్ని కొనసాగించాలని, అక్రమ బదిలీలు సరిచేయుటగాని శ్రీ కంచర్ల సుబ్బారావు (సమితి యు.టి.యఫ్. శాఖ ప్రధాన కార్యదర్శి) గారిపై మోపబడిన అక్రమ ఆరోపణలు రద్దుచేయుటగాని అంగీకరింపకపోవటంతో 23-7-77 న సమితి ఆఫీసు ముందు అమరణ నిరాహారదీక్ష ప్రారంభమయింది.

దీక్షా శిబిరంలో శ్రీ కంచర్ల సుబ్బారావు (ఎ. పి. యు. టి. యఫ్.) శ్రీ మండాది వెంకటేశ్వర్లు (ఎ.పి.టి యఫ్.) శ్రీ సూర్యదేవరజోషి (ఎ. పి. యు. టి. యఫ్.)గార్లు సంయుక్త సంఘటన తరపున అమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆ దీక్షను బలపర్చుతూ స్థానిక యస్. యఫ్. ఐ ప్రదర్శనజరిపింది.

యు. టి. యఫ్. కృష్ణాజిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. యేసురత్నంగారు 23-7-77న నిరాహారదీక్ష శిబిరానికివెళ్ళి సత్యాగ్రహుల్ని పరామర్శించి బి. డి. ఓ.గారితో సమస్యలను తక్షణం పరిష్కరించాలనియు, వ్రాత పూర్వకమైన సమాధానము యివ్వాలనియు రిప్రజెంటు చేశారు. కొన్ని సమస్యలపై వ్రాతపూర్వకమైన సమాధానములిచ్చినా, అసలు సమస్యల పరిష్కారానికి ఆయన సుముఖత వెల్లడింపలేదు.

నిరాహారదీక్ష ప్రారంభించటంతో అధికారవర్గంకదిలింది చివరికి మూడురోజుల నిరాహార వ్రతం తర్వాత సమస్యల పరిష్కారానికి అధికారులు దిగివచ్చి వ్రాత పూర్వక హామీ యివ్వటంతో నిరాహారదీక్ష విరమింపబడింది.

## ఉద్యమ వార్తలు

కృష్ణాజిల్లా : జిల్లాశాఖ నూతనకౌన్సిల్ విస్తృత సమావేశం శ్రీ జె. సత్యంగారి అధ్యక్షతన 3-7-77న ఆరుగొలనులో అత్యంత వైభవంగా జరిగింది. సభాప్రారంభానికిముందు జాతీయ పతాకాను శ్రీ మూల్పూరు రామయ్య (సర్పంచ్) ఉద్యమ పతాకను శ్రీ వి. సుబ్బారావుగార్లు ఆవిష్కరించారు.

రాష్ట్రసంఘం తరపున అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ యు.టి.యఫ్. కృషిని సమీక్షించి ఖమ్మం మహాసభప్రాధాన్యతను వివరించారు. శ్రీనాదెళ్ళ సీతారామాచారి (ఉపాధ్యక్షులు, యు.టి.యఫ్.) సందేశమిస్తూ 'విద్యారంగంలో ఏర్పడిన సంక్షోభాన్ని దాన్ని తొలగింప వలసిన కర్తవ్యాన్ని వివరించి సమరశీల దృక్పథంగల ఐక్య ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పేరు. శ్రీ యన్. రామకోటేశ్వరరావు (హెడ్మాష్టరు, ఉద్దపగల్లు) సందేశమిస్తూ యు. టి. యఫ్. కార్యక్రమాల్ని ప్రస్తావించి, జిల్లాలో సెకండరీ రంగంలోకూడా ఉద్యమ విస్తృత వ్యాప్తిని ఆకాంక్షిస్తూ శీలసంపత్తి, కార్యదక్షతగల ఉపాధ్యాయులే జాతి ప్రగతిని తీర్చిదిద్దగలరని ఉద్ఘాటించారు. శ్రీ డి. దశరథరామయ్య (బి.యిడి,వల్లూరమూడి)గారు సందేశం పిదప జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం సభకు నివేదించిన కృషిరిపోర్టు జమాఖర్చులు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి.

పిదప శ్రీ జె. సత్యంగారు 'ఎయిడెడ్ పాఠశాలలటీచర్లు అనుభవిస్తున్న నికృష్ట పరిస్థితిని వివరిస్తూ వివిధ తీర్మానాలు ప్రవేశపెట్టేరు. వాటి ఆమోదం పిదప శ్రీ కె. నారాయణరావు పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ యన్. రామకోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ పి. సోమయ్య, కె. జగన్నాథరావు, కె. శారి. పి. కె. విక్టర్ గార్లు ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎమ్. ఏసురత్నం కార్యదర్శులుగా సర్వశ్రీ జె. సత్యం, కె. సుబ్బారావు, పి. శ్రీరాములు మరి 11 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.

జిల్లా ఉద్యమం సెకండరీ రంగంలోకి చొచ్చుకుపోవటం, సెకండరీ కార్యకర్తలు కార్యవర్గంలోకి రావటం ప్రతినిధులకు ఆనందోత్సాహాల్ని కల్గించింది. ఆహ్వానసంఘం ఉచిత భోజన ఫలహార సౌకర్యాల్ని కల్గించి కౌన్సిల్ జయప్రదంకావటానికి విశేషంగా తోడ్పడింది.

విద్యాగోష్ఠి : శ్రీ కె. నారాయణరావు అధ్యక్షతన జరిగిన విద్యాగోష్ఠిలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అధ్యక్షులు 'స్వరూపంలోను స్వభావంలోను విద్యావిధానంలో మౌలికమైన మార్పులు కావాలని దానికి యు. టి. యఫ్. నిర్మాణయుతమైన కార్యక్రమాన్ని తీసుకొన్నదని వివరించిన పిదప, సభను ప్రారంభిస్తూ శ్రీ లక్ష్మణరెడ్డి (లెక్చరర్, వి. కె. ఆర్. కాలేజి, బుద్ధవరం) ప్రస్తుత విద్యావిధానంలోని ప్రధాన లోపాలను ఎత్తిచూపుతూ వాటిని సంస్కరించాల్సిన అవశ్యకత తేటపరిచారు. ఈ గోష్ఠిలో డా. నండూరి వెంకటేశ్వరరావు, శ్రీ యస్. మల్లికార్జునరావు, శ్రీ యం. కోటేశ్వరరావు, శ్రీ వి. దశరథరామయ్య, శ్రీ సి. హెచ్. సుబ్బారావు, శ్రీ జె. సత్యం, శ్రీ పి. సోమయ్య, శ్రీ కె. జగన్నాథరావు, శ్రీ పి. రామలింగేశ్వరశర్మ ప్రభృతులు పాల్గొని తమ అమూల్యమైన అనుభవాన్ని తెలియజేశారు.

## రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా విద్యావ్యవస్థ మారాలి

ఏ విద్యావిధానానికైనా కొన్ని లక్ష్యాలుంటాయి. అవి ఆయాదేశాల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రగతికి పునాదులుగా నిర్దేశింపబడతాయి. ఆ లక్ష్యాలకనుగుణంగా విద్యాలయాల్లో భావిపౌరులు రూపొందించబడతారు. కాని ప్రస్తుతం మన దేశంలో అమలులోవున్న విద్యావిధానానికి ధనసంపాదన తప్ప ఏలక్ష్యమూ కన్పించటంలేదు. రాజ్యాంగంలో సోషలిజం సెక్యులరిజం, ప్రజాస్వామ్యంలక్ష్యాలుగా నిర్దేశింపబడినా వాటి కనుగుణంగా విద్యావిధానం రూపొందించబడలేదు.

'సోషలిజం' అనగానే విద్యారంగంలో అన్ని వర్గ విభజనలు రద్దు చేయబడాలి. కలవాడికొక విద్యలేనివాడికి మరొక విద్య ఉండ గూడదు. ప్రభుత్వాధ్వర్యం కింద విద్యా సంస్థలన్నీ నడపబడాలి. నిరక్షరాస్యత నిర్మూలింపబడాలి. విద్యా హక్కు పనిహక్కు ప్రాథమిక హక్కులుగా ఉండాలి.

అలాగే 'సెక్యులరిజం' అనగానే మతాతీతమైన, కుల దురహంకారం ప్రేరేపించని, ప్రాంతీయతత్వం రేకెత్తించని పాఠ్యాంశాలు, సిలబస్ రూపొందింపబడాలి.

# విద్యావిధానం - తీరుతెన్నులు

శ్రీ టి. యస్. మాధవరావు
యమ్. ఏ. బి. యిడి.

'ప్రజాస్వామ్యమ'నగానే అన్ని స్థాయిల్లోను ఆ సంప్రదాయాలు పాటింపబడాలి. తరగతిలో లీడర్ ఎన్నికలు, పాఠశాల నాయకుని ఎన్నికలు, విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి మెలిసి ఉండే ఆయా కమిటీల ఎన్నికలు జరుపబడుతూ ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం విద్యా పాలన సాగుతుండాలి.

—కాని ప్రస్తుతం రాజ్యాంగ లక్ష్యాల కనుగుణమైన విధానాలున్నాయా ? లేవు... లేవు—అనేదే సమాధానం.

### మారని దుస్థితి

వివిధ మేనేజిమెంట్ల క్రింద ఇప్పటికీ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. కలవారి కుపయోగించే స్పెషల్ స్కూళ్ళు పుట్టగొడుగుల్లా లేస్తున్నాయి. నూటికి 72మంది ఇంకా నిరక్షరకుక్షులే విద్యాహక్కు, పనిహక్కు ప్రాథమిక హక్కులుగా లేవు.

ప్రాంతీయ మతతత్వాల్ని ప్రేరేపించే పాఠ్యాంశాలు, కులదురహంకారాన్ని రేకెత్తించేవిధానాలు ఇంకా అవలంబింపబడుతున్నయ్. చదువుకోవాలన్నా, ఉద్యోగంకావాలన్నా కుల మత ప్రసక్తి ఉంటూనేఉంది. ఆఖరికి ప్రజాప్రతినిధిని నిలబెట్టాలన్నా, మంత్రుల ఎన్నిక కావాలన్నా కుల మత ప్రాతిపదికలే పాటించబడుతున్నయ్. పై విధానాల దుష్ఫలితాలే 'జైతెలంగాణా' 'జైఆంధ్ర' ప్రాంతీయ దురభిమాన ఉద్యమాలు.

ఇక ప్రజాస్వామికహక్కులు అత్యవసరపరిస్థితికాలంలో నిలువునా ఖూనీచేయబడినయ్. పాఠశాలల్లో ఎన్నికలన్నీ నిషేధింపబడినయ్. ఎవరూ తమబాధల్ని చెప్పుకోటానికి వీలేదు. తమకష్టాల్ని తీర్చుకోటానికి వీల్లేదు. సంఘ కార్యక్రమాలు నిర్వహించుకోటానికి వీల్లేదు.

—ఈ విధంగా మనరాజ్యాంగ లక్ష్యాలు విద్యారంగంలో ఆచరణలో అమలులోకి రాలేదు.

బిడ్డవచ్చినా పురిటికంపువదల్లేదని బ్రిటిష్‌వాళ్ళుపోయినా ఆ వలస విద్యావిధాన విషప్రభావం మనల్ని వీడలేదు. స్వతంత్రం వచ్చి 30 ఏళ్ళయినా దేశం మొత్తంమీద అక్షరాస్యత కేవలం 30 శాతం మాత్రమే. ఆ అక్షరాస్యుల్లోకూడా లక్షలాదిమంది నిరుద్యోగ రక్కసి పెనుకోరల్లోచిక్కి నిరాశా నిస్పృహలకు లోనౌతున్నారు. ఉన్నత విద్యావంతులు తగు ఆదరణలేక మంచి బ్రతుకు దొరకుతుందని విదేశాలకు వలస పోతున్నారు. దేశ ప్రగతికి ఉపయోగించాల్సిన శాస్త్రజ్ఞులు అవమానాల పాలై ఆత్మహత్యలుకూడా చేసుకొంటున్నారు. ఫలితంగా జాతిశక్తి నిర్వీర్యమౌతున్నది. ప్రజాచైతన్యం కుంటుబడుతున్నది. ఉత్పాదనాశక్తి పరిమితమౌతున్నది.

సామాన్య ప్రజలుకూడా యీ చదువుల్ని పొట్టకూ బట్టకూ రానివిగానే ఇప్పటికీ పరిగణిస్తున్నారు. కట్నాల చదువులుగానే భావిస్తున్నారు. చదువుకొన్నవాళ్ళు హిప్పీ సంస్కృతికి అలవాటుపడుతూ ... వివేకానికి విజ్ఞానానికిగాక వెర్రి మొర్రి వేషాలకు ప్రాధాన్యత ఇస్తుంటే విస్తుపోతున్నారు. ఈ చదువులు పిల్లల్ని పాడుచేస్తున్నాయనే నిర్ధారణకు వస్తున్నారు. గ్రామాల్లో ... పట్టణాలలో కన్పించే దృశ్యాలుకూడా ఆ భావనకు తగినట్టుగానె వున్నాయి. మధ్యలో చదువులు చాలించినవాళ్ళు ... అటు పనికి ఇటు చదువుకి రెంటికీ చెడినరేవళ్ళు ఏ చీట్లపేక ఆడుతూనో ... సెంటర్లలో కూర్చొని పనికిమాలిన కబుర్లు చెప్పుకుంటూనో ... బార్లకి బీర్లకి అలవాటు పడుతూనో కోకొల్లలుగా కన్పిస్తున్నారు. ఈ విధంగా అపారమైన యువశక్తి ... జాతిప్రయోజనాలకు ఉపయోగించకుండా అపమార్గంపట్టి వ్యర్థమౌతున్నది. పనికి మాలిన బానిస విద్యావిధానాన్ని విడవకుండా అమలుపరచటంవలనేయీదుష్ఫలితాలు ఎదురౌతున్నాయనేది నిర్వివాదాంశం.

ఈ విద్యావిధానాన్ని మార్చటానికి అనేక విద్యా కమీషన్లు నియమింపబడినయ్. అవి దేశ కాల పరిస్థితులకు అనుగుణమైన అమూల్యమైన సూచనలు కూడా చేసినయ్. కాని అవి కాగితాల మీదే ఉండి బుట్టదాఖలు చేయబడినయ్ కళ్ళనీళ్ళు తుడవటానికి కమిషన్లు ... ఆచరణలో పెట్టడానికి మాత్రం బడ్జెట్ లేదనే కుంటిసాకులు !

ఈ మధ్య 'వృత్తి ప్రధానమైనవిద్యను ప్రవేశ పెడతాం' అనే ప్రకటనలు వచ్చినయ్. దానితో 'క్రాఫ్ట్‌సెంటర్డు ఎడ్యుకేషన్' వస్తుందని ఆశతో ఎదురుచూశాం. అది రాకపోగా 'ఎగ్జామినేషన్ సెంటర్డు ఎడ్యుకేషన్' అంతకంతకూ ముఖ్యంగా పరిగణింపబడుతున్నది. నత్తనడక నడిచే ఆ విద్యా విధానానికి కూడా స్థిరత్వం లేదు. డిగ్రీచదువుల్లో ఓ. ఆర్., యన్. ఆర్.

యమ్. ఆర్., అర్. ఆర్., యమ్. యన్. ఆర్-ఇలా ఎన్నో... వింటుంటే మతిపోతున్నది.

## తలకుమించిన బరువు

ఇది ఇలా ఉంటే... అత్యాశతో పిల్లలపై తలకుమించిన బరువు పెట్టబడుతున్నది. ప్రాథమిక స్థితిలోను ఉన్నత స్థితిలోను బండెడు పుస్తకాల్ని మోస్తూ నిక్కుతూ నీల్గుతూ పిల్లలుబడికి వెళ్ళాల్సి వస్తున్నది. సిలబస్, పాఠ్య పుస్తకాల స్థాయిబోధించే ఉపాధ్యాయులకు, ఆకళింపు చేసుకొనే విద్యార్థులకు సాధ్యం గానంత పెంచటం జరిగింది. సాంద్ర వ్యవసాయం (ఇన్టెన్సివ్ కల్టివేషన్) లాగా సాంద్రబోధన (సిలబస్ తక్కువ...బోధన ఎక్కువ) ప్రయోజనకరంగా ఉంటుంది గాని తలకు మించిన బరువువేస్తే విద్యార్థి అజీర్ణరోగి బావతవుతాడు. ఆ రోగికి తోడు పనిగంటలూ, పనిదినాలూ ఎక్కువచేస్తే అతని దీన స్థితి యిక చెప్పనే అక్కరలేదు.

పరిశోధనాజిజ్ఞాస, శాస్త్రీయ ఆలోచనా విధానము (Spirit of Inquiry) (Scintific temperment) ఉండాలని 44వ భారత రాజ్యాంగసవరణ చెప్తున్నది. మరి అవిరావాలంటే అందుకనువుగా విద్యావిధానం, బోధనా పద్ధతులుమారాలి. క్లాసురూం వాతావరణం అత్యాకర్షణీయంగా ఉండాలి. కాని నేడు దానికి విరుద్ధమైన పరిస్థితి కన్పిస్తున్నది.

క్లాసురూంని నాలుగు గోడలమధ్య జీవితఖైదుగా బడి పిల్లలు భావిస్తున్నారు. పాఠశాలల్లో సూర్యచంద్రులు కాపురముండే కప్పులేని పాఠశాలే ఎక్కువ. దుమ్ముతో ధూళితో పశువుల పాకలకంటె హీనంగా ఉంటున్నాయి. కటిక నేలపై ఇరుక్కొని కూర్చొని (ఇరుకు చీకటిగదిలో 50 లేక 65 విద్యార్థులు కూడా) పాఠాలు వినాల్సి వస్తున్నది. ఇక అయ్యవారి బ్రతుకు సరేసరి... మూడుకాళ్ళ కుర్చీమీద బ్యాలన్స్ నిలిపి, పగిలి పోయి కాలువిరిగి ముందుకు వంగిపోయిన (అతని బ్రతుకు లాగా) టేబుల్ ముందు నిలబడి, చినిగిపోయిన కోటుతో, మసి కలు పేసికొన్న చొక్కాతో కుటుంబచింతల్లో ఆ పిల్లలికి అయ్యవారు దర్శనమిస్తుంటారు. ఏమాత్రం మనోవికాసంలేక చీకటి గూడుకట్టుకొన్న తమ మనోఫలకాలకు ప్రతిబింబంగా రంగు మాసిపోయిన నల్లబల్లను (బ్లాక్‌బోర్డు - నో - డార్క్ బోర్డు) చూస్తూ పోషకాహారానికి నోచుకోని తెలవేసిన నీరసపు మొగాలతో, ఉసురోమనే ఆ పసి ప్రాయల్ని ఆ భావిపౌరులను చూస్తుంటే మన బడుల వాతావరణం ఎంత దయనీయంగా హీన స్థితిలో ఉందో అర్థమౌతుంది బట్టీపద్ధతి (లేక రుబ్బుడు పద్ధతి) పైబడుతున్న ఆ పసివాళ్ళ మనసులుకూడా క్రమంగా బండబారి... బడికి వెళ్ళడానికే మొండికేసే దుస్థితి ఏర్పడు తున్నది.

ఇక ఉపాధ్యాయుడు ఆ నల్లబల్లపై అతని మనసులా మాటిమాటికి విరిగే సుద్దముక్కలతో (అవీ కొన్ని స్కూళ్ళలో లభ్యంగావు) ఆర్థికంగా చితికిపోయి అనారోగ్యంతో క్రుంగి పోయి వణుకుతున్నవేళ్ళతో వ్రాస్తుంటే అక్షరాలు క్షరాలై సరిగ్గా అంటవు. ఇదీమన తరగతి వాతావరణస్థితి.

## బోధనా పద్ధతులు

బోధనా పద్ధతులలో అనేక శాస్త్రీయ విధానాలు వచ్చినయ్. వాటిప్రకారం టీచర్ పురాణం చెప్పినట్లుగా పీకియుడంతా వాగే పనిలేదు. విద్యార్థులు కేవలం శ్రోతలుగా (పేసివ్ లిజనర్స్‌గా) వుండేస్థితిలేదు. కాని మన బళ్ళల్లో ఇంకా ఆస్థితి వుంది. ఫలితంగా తనువు ఇక్కడా ... మనసు ఎక్కడో! (ఏ సినిమాపోష్టర్ పైనో... డిటెక్టివ్ నావల్స్‌పైనో... చెత్త పెక్స్‌పత్రికలపైనో!)

ఆ నూతన శాస్త్రీయ బోధనా పద్ధతుల ప్రకారం విద్యార్థులు నేర్చుకోవలసిన విషయానికి కొన్నిసూచనలు మాత్రం టీచరిస్తారు. వాటిద్వారా పిల్లల్లో ఆలోచనాసక్తినీ, ఆసక్తినీ రేకెత్తిస్తారు. (అలా రేకెత్తించటం తేలికైన పనేమీకాదు ఉపాధ్యాయుని నిత్యవిద్యా వ్యాసంగం, పూర్తి ప్రిపరేషన్; దానికి తోడ్పడుతుంది.) స్వయం కృషివలన, చర్చలవలన, ప్రకృతినుండి, గ్రంథాలయాలనుండి అనేక విషయాలు విద్యార్థులు నేర్చుకుంటారు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకొంటారు. అందువలనే పాశ్చాత్యదేశాలలో ముఖ్యంగా సోషలిస్టు దేశాలలో సైన్సు అద్భుతంగా అభివృద్ధి చెందటానికి అంతమంది పరిశోధకులు విజ్ఞానశాస్త్ర నిపుణులు రూపొందడానికి ప్రాతిపదిక ఏర్పడుతున్నది.

## రెసిడెన్షియల్ స్కూల్స్

విద్యసరిగ్గా అంటాలంటే విద్యార్థులకూ ఉపాధ్యాయులకూ సాన్నిహిత్యం అవసరం. దానికి దారితీసేవే రెసిడెన్షియల్ స్కూళ్ళు. ఇవి ప్రతిభా వంతులకేగాక అందరికిఅందుబాటులో వుండేట్టు దేశవ్యాప్తంగా విరివిగా నెలకొల్పబడాలి. వీటికి డబ్బులేదనే సాకుతో ప్రభుత్వం వెనుకాడరాదు. ఇది భావి భారత జాతిని రూపొందించే సమస్య పాశ్చాత్య దేశాల్లో యీ రెసిడెన్షియల్ స్కూళ్ళేఎక్కువ. విద్యార్థి వేషభాషల్ని బట్టి ప్రవర్తనబట్టి అతడే రెసిడెన్షియల్ విద్యాసంస్థలో చదివాడో మనం గుర్తించవచ్చు. చదువూ సంస్కారం పౌర బాధ్యతలు ఉన్నత జీవిత లక్ష్యాలు అతనికక్కడ అలవడతాయి. ముఖ్యంగా సోషలిస్టుదేశాలలో ఆ విధానం గణనీయంగా పెంపొందుతున్నది. సోషలిజం లక్ష్యంగా చెప్పుకొంటున్న మన దేశంలోకూడా అట్టి విద్యాసంస్థలు పెంపొందాలి. కాని మన పబ్లిక్ స్కూళ్ళలోను, రెసిడెన్షియల్ స్కూళ్ళలోను Rich and merit ప్రాతిపదికపై ప్రవేశం ఇవ్వబడుతున్నది. వాటి ప్రయోజనం ఎక్కువమందికి క్లాసులు తెప్పించటంగా భావింపబడుతున్నది. నిజమైన ప్రయోజనం అదిగాదు. వాటిల్లో సోషలిస్టు పౌరుణ్ణిగా రూపొందించే శిక్షణ ఇవ్వబడాలి. అదే అసలు ప్రయోజనం.

## మూలిగే రోగిమీద తాటిపళ్ళు

అసలే పాఠ్యగ్రంథాలు బరవు...సిలబస్ భారంతో విద్యార్థి క్రుంగిపోతుంటే...మూలిగేనక్కమీద తాడిపండు పడ్డట్టు విద్యా ప్రమాణాన్ని పెంచేసాకుతో పనిగంటలు బడిదినాలు పెంచబడ్డాయి. (ఆందోళన తర్వాత ఉపసంహరించుకొన్నారనుకోండి!) వీలయినంత విశ్రాంతి కల్పించటం, ఆటుపాటలకు అవకాశాలెక్కువ చేయటం, పాఠ్యేతరాంశాలద్వారా సర్వతోముఖవికాసాన్ని కలుగజేయటం, ఈ దేశపు ఉష్ణ శీతోష్ణ పరిస్థితి కనుగుణంగా బడిపిల్లల పోషకాహారస్థితి కనుగుణంగా

ఒడిగంటులు నిర్ణయించటం సరియైన శాస్త్రీయ పద్ధతి. అలా గాకుండా చిత్తం వచ్చిన పద్ధతులవలంబిస్తే అన్నప్రాశన రోజున అవకాయబద్దతో తినిపించినట్టవుతుంది మనవిద్యార్థులపని.

## ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి

విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి 1.20కి మించరాదు. అలాఅయితేనే వ్యక్తిగత శ్రద్ధచూపటానికి వీలవుతుంది. విద్యార్థి స్థాయిని సరిగ్గా అంచనా వేయటానికి వీలుపడుతుంది. ఉపాధ్యాయుడు విద్యార్థితో సన్నిహితంగావుండే పరిస్థితి కల్పింప బడుతుంది.

## యూనిఫారమ్ డ్రస్

విద్యార్థులలో సమానత్వ భావన రావాలంటే వారికి యూనిఫాం డ్రస్ అవసరం. దీన్ని చాలాతక్కువ విద్యాసంస్థలే అమలు పరుస్తున్నవి. అందరికీ అందుబాటులోవుండే డ్రస్‌నే పెట్టి యూనిఫాం డ్రస్ నిర్బంధంచేయాలి. టీచర్లకుకూడా యూనిఫాం వుండాలనే, సూచనవున్నది. మంచిదే ... కాని దానికయ్యేఖర్చు ప్రభుత్వమే మంజూరుచేసి ప్రోత్సహించాలి

## సోషలిస్టు భావాలు

ఉపాధ్యాయుడు సోషలిస్టు అయితేనే... (శాస్త్రీయ సోషలిస్టు... ఫేషన్ సోషలిస్టుకాదు) విద్యార్థులను ఆ తరహాగా రూపొందించగలడు. అంటే ఉపాధ్యాయులకు శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలి. ఆ వృత్తికి దగిన గౌరవం (శ్రమ గౌరవం) పెంచాలి. ఆ విధంగా సమాజంలో బ్రతకలేని బడిపంతులుగా గాక... బ్రతుకుదిద్దే బడిపంతులుగా గుర్తింప బడాలి. ఇంకా ఎక్కువగా సెక్యులర్ ప్రాతిపదికపై సిలబస్, విద్యా విధానం రూపొందింపబడాలి. స్వయం కృషి, స్వయం సహాయం విద్యార్థులు నేర్చుకోవాలి. పనిచేయటంలోనే, శ్రమించటంలోనే నిజమైన సంతోషం ఆనందం ఉన్నదని విద్యార్థులు గుర్తించేట్లు చేయాలి. వర్క్ ఈజ్ వర్‌షిప్ అని వారు గ్రహించేటట్టు చేయాలి. విద్యార్థులు కలిసి మెలిసి తరతమ భేదాలు లేకుండా అన్యోన్య సహాయంతో పరస్పర సుహృద్భావం కలిగించే ప్రాజెక్టు మెథడ్ విహార యాత్రలు, టీమ్‌వర్క్, గ్రేస్‌వర్క్ లాంటి విధానాలు విద్యా సంస్థలలో ప్రవేశపెట్టబడాలి. తరచు శ్రామికులతో కలిసి వర్క్ షాపులలోను, పరిశ్రమల్లోను, పొలాల్లోను వారిని పనిచేయించాలి. దానివలన ప్రాక్టికల్ నాలెడ్జి పెంపొందటమే కాకుండా కష్టజీవులకంటె తాము ఉన్నతుల మనే అహం తొలగుతుంది. చదువు గర్వం అతిశయం తగ్గుతుంది. దేశప్రజలేస్థితిలో ఉన్నారో భావిపౌరులుగా తమ కర్తవ్యం ఏమిటో తెలిసి జీవితాలకూ విద్యకూ దగ్గర సంబంధం ఏర్పడుతుంది.

## ఉపాధ్యాయ-విద్యార్థి సంబంధాలు

పసివాళ్ళుగా వున్నప్పుడువాళ్ళ లేతమనస్సులు దెబ్బ తినకుండా... చేతిబెత్తంతో భూతంలా కన్పించకుండా ఆత్మీయత అనురాగాలు పెంపొందాలి. అందుకే తల్లి ... తండ్రి తర్వాత గురువుఅన్నారు. వయసువచ్చిన విద్యార్థులకు ఒక ఆత్మీయుడైన స్నేహితుడుగా ఉపాధ్యాయుడుగా వుండాలి. తనజ్ఞానంతో బోధనాపటిమతో గౌరవ భావం పెంపొందించుకోవాలి.

కొంతమంది విద్యార్థులకు తమ ప్రక్కనే కూర్చున్న వారి పేర్లుకూడా తెలియవు. తమ అధ్యాపకుల పేర్లు అసలే తెలియవు. నంబరు...నిక్ నేమ్స్... సబ్జక్టు టీచరుగానే వాళ్లు గుర్తుంటారు. పోలీసు కానిస్టేబుల్‌వలె ఉపాధ్యాయులు పిల్లల్ని నంబర్లతో పిలుస్తుంటారు. క్లాసుల్లో ఎక్కువమంది విద్యార్థులు డటమే ఆ అనాసక్తికి కారణం. అలాకాక వుపాధ్యాయులు విద్యార్థులు కలిసిమెలిసి ఒకకుటుంబంగా జీవించటం, చదువుకోవటం ఆడుకోవటం, పాడుకోవడం ఈవిధమైన సోషల్ వాతావరణం విద్యాసంస్థల్లో ఏర్పడాలి. అలావుంటే విద్యార్థులకు గురువుల యెడ భయం, భక్తి పోతుందని కొందరు భావిస్తుంటారు. కాని గురు శిష్యసంబంధంలో భయభక్తులకన్నా ప్రేమ ... ఆత్మీయతలు ప్రధానంగాఉండాలి. దాన్ననుసరించి భక్తి విశ్వాసాలు ఏర్పడతాయి. విద్యార్థులనుండి భయభక్తి విశ్వాసాలు గౌరవం పొందడం ఒక అసిధారా వ్రతం. దానికి గురువుకు ఎంతో శ్రమ, దీక్షకావాలి. దానికోసం ఉపాధ్యాయులు తీవ్రంగా ప్రయత్నించాలి.

గురువులు విద్యార్థుల విద్యాసమస్యలేగాక వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులన్నీ అర్థంచేసుకొని సదవగాహనతో సానుభూతితో ఆ సమస్యల పరిష్కారానికి పాటుబడుతుండాలి, తగు సలహాలనిస్తుండాలి. అలా పెరిగినవిద్యార్థి భావిజీవితంలో స్వంతలాభం కొంతమానుకొని పొరుగువాడికి తోడుపడుతూ ఉంటాడు. సోషలిస్టు పౌరుడుగా రూపొందుతాడు. ఆ సాంఘిక సేవాభావం ప్రోద్బలానికి నిర్బంధముగా ప్రతి విద్యాసంస్థలో స్కౌటు, యన్. సి. సి రెడ్‌క్రాస్ మొదలైనవి ప్రవేశపెట్ట బడాలి. వాటిల్లో శిక్షణపొందినవారు వ్యక్తిస్వార్థంకన్నా సంఘ శ్రేయస్సే ముఖ్యమని భావిస్తాడు.

## ఆటలు — వ్యాయామం

విద్యాసంస్థలలో ఆటలు, వ్యాయామంకూడా శారీరకమైన ఆరోగ్యాన్ని, బలాన్ని చేకూర్చి తద్వారా మానసిక వికాసాన్ని పెంపొందింపజేస్తవి (ఎ సౌండ్ మైండ్ ఇన్ ఎ సౌండ్ బాడీ) మనకావలసింది పుస్తకాల పురుగులుగాదు. ఆరోగ్యంతో... విజ్ఞానంతో కళకళలాడే భావిపౌరులు. ఉత్తి పుస్తక జ్ఞానం వుంటేచాలదు ఆటలాడుకొనే సమయంలోగతసంవత్సరం ప్లేఅవర్స్ ప్రవేశపెట్టబడ్డాయి. ఈమధ్య జరిగిన ఒలెంపిక్స్‌లో మనదేశం ఒక్క పతకాన్నికూడా పొందలేదంటే ఆటలు, వ్యాయామం యెడ మనవిద్యాసంస్థల్లో ఎంత నిర్లక్ష్యం చూప బడుతున్నదో అర్థమౌతుంది. ఏ అభివృద్ధి అయినా క్రిందిస్థాయి నుండి ఒకక్రమపద్ధతిలో పెంపొందాలిగాని అప్పటి కప్పుడు ఊడిపడేదేమీ వుండదు. అటువంటి శిక్షణతోనే తూర్పు జర్మనీ, రష్యా, అమెరికాలతో తుడియెదంగా ప్రపంచ కీర్తిపొందింది. సోషలిస్టు దేశాలు అగ్రస్థానానికి వచ్చాయి. ఆ దేశాలలోని బాలబాలికలకు మనదేశంలో వారికి ఆరోగ్యంలో ... ఉత్సాహంలో... బలంలో ఆ శిక్షణ లేకపోవటంవలనే హస్తిమశకాంతరం వుంటున్నది.

బాలురతోపాటు బాలికలకుకూడా శరీర పరిశ్రమ,

# విద్యాప్రపంచం

## 'నేటి విటీ' తొలగింపుకు కృషి

హైదరాబాద్‌లో యు.టి.యఫ్. పక్షాన ముఖ్యమంత్రి; పంచాయత్‌రాజ్ విద్యాశాఖ మంత్రులు; పంచాయత్‌రాజ్, విద్య, ఫైనాన్స్ కార్యదర్శులు; విద్య, గ్రంథాలయ డైరెక్టర్లు, యల్.యఫ్. ఎగ్జామినర్ మొదలగు వారిని యీ నెల 20 నుండి 23 వరకు కలసి వివిధ సమస్యలపై రిప్రజెంట్ చేయటం జరిగింది 572 జి. ఓ. లో 'నేటివిటీ' సూత్రాన్ని త్వరలో తగు రీతి సవరిస్తామని. మిగిలిన ఇన్‌సర్వీసు బి. యిడి లను అప్‌గ్రేడ్ చేస్తామని, 68 పూర్వపు ఎరియర్స్ విడుదల చేస్తామని, గ్రంథాలయ సంస్థల ఉద్యోగులకు కూడ కుటుంబ నియంత్రణ ఉత్తర్వులిస్తామని, ఖమ్మం జిల్లాపరిషత్తులో ఇన్‌సర్వీసు వి. యి. టి.లకు జరిగిన అన్యాయం సరిచేస్తామని, ముమ్మిడివరం సమితిలో హిందీ పండిట్ విషయం ఎంక్వయిరీ జరిపి తగు ఉత్తర్వులిస్తామని తుని మునిసిపాలిటీలో అడ్వాన్ ఇంక్రిమెంట్లు రికవరీ నిలుపుదల చేస్తామనీ. కోరుకల్లు ఓరియంటల్ హైస్కూలు ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిచేస్తామని సెంట్రలు స్కూల్లో చదివిన వారికి రాష్ట్ర కాలేజీల్లో చదివే దానికి ఉత్తర్వులిస్తామని, సి. డి. మొదటి వాయిదా మొగల్తూరు మొదలగు సమితులకు వెంటనే విడుదల చేస్తామని, నెలాఖరుకు జీతాలు చెల్లించేలా 25వ తేదీనే ఆథరైజేషన్ పంపగలమనీ, ఇటీవల ప్రకటించిన కేంద్ర ప్రభుత్వపు నిర్ణయాల ఆర్డర్లు రాగానే, బిల్లులు పంపిన మేనేజిమెంట్లకు సి. డి. రెండవ వాయిదా తక్షణం విడుదల చేస్తామనీ, నిర్బంధ రిటైర్‌మెంటు కేసులు పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామనీ, హామీ లివ్వటం జరిగింది. ఈ రాయబారవర్గంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్ష, కార్యదర్శులు పాల్గొనటం జరిగింది.

## పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష సంఘటన విద్యా ప్రణాళిక

పశ్చిమ బెంగాల్‌లో అధికారానికి వచ్చిన వామపక్ష సంఘటన తమ 'ఎన్నికల ప్రణాళిక'లో విద్యారంగంలో తన విధానాన్ని ఇలా వివరించింది.

విస్తృత ప్రజానీకపు తోడ్పాటుతోను, చట్టబద్ధంగాను, ప్రభుత్వ యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించి, నిర్దిష్టమూ పటిష్టమూ అయిన కార్యక్రమాల్ని చేపట్టటంద్వారా నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషి చేయటం జరుగుతుంది. విద్యా విధానాన్ని శాస్త్రీయ పద్ధతులలో సంస్కరించి మాధ్యమిక స్థాయివరకు అందరికీ నిర్బంధ విద్యాబోధనను ప్రవేశ పెట్టటం జరుగుతుంది. సాంస్కృతిక రంగంలో సామ్రాజ్యవాద అవశేషాలను, చొరబాటును, తొలగించి అభ్యుదయకరమైన సాంస్కృతిక కార్యకలాపాలను ప్రోత్సహించటం జరుగుతుంది.

8వ తరగతి వరకు విద్యార్థులకు పుస్తకాలు స్టేషనరీ తదితర వస్తువులను ఉచితంగా పంపిణీ చేయటం, ప్రాథమిక స్థాయివరకు ఉచిత మధ్యాహ్న భోజనాన్ని అందించటం జరుగుతుంది.

ఉన్నత విద్యా స్థాయివరకు మాతృభాషలోనే చదువుకొనే హక్కును ప్రజలకు కలిగించటానికి చర్యలు తీసుకోబడతాయి. ఉర్దూ, నేపాలీ, సంతాలీ భాషలతోసహా ప్రాంతీయ భాషలద్వారా ఉన్నతస్థాయి విద్యను ఆర్జించటాన్ని ప్రోత్సహించటం జరుగుతుంది.

అన్నిరకాల విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర ఉద్యోగులకు రక్షణ కల్పింపబడుతుంది. అన్నిరకాల ఉపాధ్యాయులకు ప్రభుత్వమే నేరుగా నెలసరి వేతనాలను చెల్లించేఏర్పాటు చేయబడుతుంది.

1976వ సంవత్సరపు పశ్చిమబెంగాల్ విశ్వవిద్యాలయ వ్యయకర్తన (కంట్రోల్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్) చట్టాన్ని రద్దు చేసి పాలనా సంస్థలను ప్రజాతంత్ర యుతంచేసి వాటిల్లో ఉపాధ్యాయులకు విద్యార్థులకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వటం జరుగుతుంది. నూతన సమగ్ర ప్రాథమిక విద్యాచట్టం చేయటం జరుగుతుంది. పాఠశాలల బోర్డులను ప్రజాతంత్ర పద్ధతులలో ఎన్నుకొనటానికి, వాటిల్లో ఉపాధ్యాయులకు తగు ప్రాతినిధ్యం కల్పించటానికి ఈ చట్టంలో అవకాశం ఇవ్వబడుతుంది. సెకండరీ విద్యాగ్రాంట్ల కమీషన్‌ను స్థాపించటం, సమగ్ర గ్రంథాలయ చట్టాన్ని రూపొందించటం జరుగుతుంది.

రాజ్యాంగపు 8వ షెడ్యూలులో చేర్చటంద్వారా నేపాలీ భాషకు రాజ్యాంగపు గుర్తింపు లభించే విధంగా కృషిచేయటం జరుగుతుంది.

---

వ్యాయామంతో కూడుకొన్న ఆటలు చాలా అవసరం. అందువలన బాలికలలో వేరేవారమన్న భావన పోతుంది. సోషలిస్టు భావన అలవడుతుంది. ఈ దేశానికి భావిపౌరులు బాలురే గాదు... అర్థభాగంగాఉండే బాలికలుకూడా.

ఈ విధంగా విద్యాసంస్థలలో సెక్యులర్, సోషలిస్టు, ప్రజాస్వామిక వాతావరణం రూపొందింపబడితేతప్ప మన జాతికి ముక్తిలేదు. రక్తిలేదు; భవిష్యత్తులేదు.

దానికి కులమతాతీతమైన విద్యాసంస్థలు విద్యాబోర్డుల ద్వారా ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం నిర్వహింపబడే స్వతంత్ర విద్యాసంస్థలు మాత్రమే దోహదకారులవుతాయి.

---

**కూనవరం సమితి :** 9-4-77న శ్రీ యం. యల్. నరసింహారావుగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ ఆర్. దానయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. అభిషేకం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. హనుమంతరావు, కార్యదర్శులుగా శ్రీ కె. రాములు, శ్రీ ఎన్. ఎన్. హయగ్రీవరావు మరి 5 మంది కార్యవర్గ సభ్యులు ఇద్దరు జిల్లా కౌన్సిలర్లు ఎన్నికయ్యారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు చేయుటకు గైడ్‌లైన్స్

Copy of :

PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION A. P. HYDERABAD.

Rc. No. 2836/C. II-1/77 Dated 13-7-1977

Sub: A.P.E.S.S.—**Transfers of Teachers by the dist. Educational Officers in the District-Certain Guide Lines-Issued.**

Read: 1.
1. Director's Proces. Rc. No. 2836/C. II-1/77, Dated 31-5-1977.
2. From the General Secretary, The State Teachers' Union, A. P. Hyd. Ref. No. A/76-77, Dt. 10-7-77.
3. Director's Procs Rc. No. 2836/C. II-1/77, Dated 25-6-1977.

The following fresh guide Lines are issued to the Dist. Educational Officers in the State for effecting transfers of teachers in Government Institutions for the Year 1977-78. They should also ensure that the academic needs of the school and subject requirements shall be the over-riding and paramount consideration:-

1. Requests of mutual transfers may be considered without any condition, provided both are similarly qualified. The request of transfer of teachers transferred last year without any consideration of stay at the present station to the stations they requested now may ,be considered.

2. The teachers who are responsible for poor results for a period of 5 years consecutively may be considered for tranfer.

3. Both wife and husband may be accommodated at the same station and in the same school, if there is not more than one school in that station.

4. A teacher who is to retire within three years may not be transferred. If he makes a request for a transfer, the request may be considerd.

5. Unmarried and widowed teachers may be posted at the places of their requests.

6. In considering the requests for transfer to another station, it may be ensured that the teachers at the latter station should putin atleast three years of service.

7. The general transfers may be completed before the end of July 1977.

8. No teacher shall be considered for transfer on mere complaints either oral or written unless the charges are thoroughly enquired into and proved.

9. The practice of deputing teachers to Offices/Schools should be discouraged it should be ensured that the surplus posts should be shifted to the needy schools.

10. The request of teachers on valid medical grounds may be considered for transfer.

11. Teachers incharge of N. C. C. / scouts/ Guides etc. may be considered where such activities are functioning and they may be exchanged with such teachers.

12. Teachers in twin cities (Hyderabad and Secundrabad) should be posted as far as possible nearer to their places of residence. But, lady teachers, blind and physically handicapped teachers should invariably be posted to the schools nearer to their residence.

The Dist. Educational Officers are requested to follow the above Guide Lines scrupulously while effecting transfers of teachers Government Institutions for the year 1977-78 and there should not be any violation in this regard. The Guide lines already issued and kept in abeyance may be treated as cancelled.

The receipt of these proceedings should be acknowledged forthwith.

ISMATH ARA BEGUM,
for Director of School Education.

---

(సెలక్షన్ గ్రేడుపై వివరణ)

Copy to :

GOVERNMENT OF ANDHRA PRADESH EDUCATION DEPARTMENT

Memo No. 4893-K1/76-8, Dated 1-7-1977.

Sub: Fixation of pay in terms of G. O. Ms. No. 235, Education dated 16-3-1974– Removal of the anomaly of seniors drawing less pay than their juniors–Regarding

Ref. G. O. Ms. No. 235, Edn., dated 16-3-74.
2. Government Memo. No. 6156-B1/68-3, Edn. dated 3-6-1969.
3. From the Director of School Education. letter No. 1897/AIII-3/76, dated 25.4-1977

In letter No. 1/C1/74-75, dated 31-10-1975 the District Educational Officer, Warangal sought for certain clarifications. The Director of school education clarified all the points except the point

as to whether the claims of the teachers who have already been promoted. temporarily, to the posts of School Assistants Grade II etc. before their reaching the maximum of the pay scales of the lower posts of the Secondary Grade Teachers i. e. Before becoming eligible for Selection Grade of Rs. 150-180/Rs. 200-240 may also be considered for giving paper promotions to selection grade.

2. Government have examined the issue and on reconsideration direct that the benefits of selection grade in the S. G. B. T. scale may be allowed to seniors holding higher posts. The number of persons actually holding the Selection Grade posts limited to 25% of the total number of posts may be taken as the criterion and in such a case in respect of teachers in the higher posts who would have got the selection grade in the lower secondary grade posts but for their promotion to the higher posts be considered for promotion to the selection grade by applying principle of one under the next below rule as if they are one on other duty by following instruction contained in Government Memorandum No. 1058-PC/71-1, Fin (PC) dated 12-8-1971 in modification of the orders in Government Memorandum No. 6156-B1/68-3 Edn. dated 3-6-1969.

3. The District Educational Officer, Warangal is requested to take action accordingly.

4. This memorandum issues with the concurrence of Finance and Planning Department vide their U. O. No. 3409 / A1 / PRC-1, 77-I. dated 29-6-1977.

R. V. KRISHNAN,
Joint Secretary to Government.

---

నెల చివరి రోజున వేతనము చెల్లించాలని ప్రభుత్వఉత్తర్వు

Copy to :

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Disbursement of monthly pay and Allowance to State Government Employees on the last working day of the month-Order-Issued-

FINANCE & PLG. (ACCOUNTS & LOANS) DEPARTMEMT

G. O. Ms. No. 176. Dated 29-4-1977.
Read the following :

1. From the Government of India, Ministry of Finance Departmet of Economic Affairs, New Delhi O. M. No. E10 (48R) (TB)/76 dated 22-2-76

The Government of India in their O. M. read above have issued orders, that the fixed pay and Allowance of all Central Government Employees irrespective of their duty station or location in India will be disbursed on the last working day of the month except those for the month of March which shall continue to be payable on the first working day of April. When the last working day of a month happens to be holiday disbursement may be made on the previous working day.

2. It has been represented by the Andhra Pradesh Non-Gazeted Governmet Officers Association that the orders issued by the Government of India may be extended to the State Employees also.

3. The Government after careful consideration have decided to extend the orders issued by Government of India to the State Government Employees also.

4. The monthly pay and Allowances of State Government Employees will be disbursed on the last working day of the month to which they relate except those for the month of March. Pay and Allowances for the month of March shall however continue to be Payable on the first working day of April, when the last working day of the month happens to be Bank holiday disbursement may be made on the previous working day.

5. In view of the disbursement of pay & Allowance on the last working day of the month, the drawing Officers in the Districts shall present the bills at the Treasury five days before the penultimate working day of the month to which they relate and the drawing officers in the twin cities of Hyderabad and Secundrabad shall present the bills as the pay and Accounts office Hyderabad before 16th of each month.

6. Necessary ammendments to Andhra Pradesh Financial Code vol 1 will be issued separately,

(BY ORDER AND IN THE NAME OF GOVERNOR OF ANDHRA PRADESH)
B. P. R. VITHAL,
Secretary to Government.

---

[ మునిసిపల్ ఉపాధ్యాయులకు కుటుంబనియంత్రణ ఆపరేషను ఇంక్రిమెంట్సు ]

Phone : 32963 Grams : STHANIKA

MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

From : To
Sri K. M. Ahmed, I.A.S.,
Director of Municipal Administration,
A. P. Hyderabad-500004.

Roc. No: 26038/77-A8

Sir,

To
The President,
A. P. United Teacherf Federation,
Akulavari Strcet, R. G. No. 109,
Vijayawada.
Dated

Sir;

Sub: Establishment - Municipal Employees- Extention of Certain Government orders Requested.

Ref: Your letter No. 21/77. dt. 12-5-1977

With reference to your letter cited, I have to inform you that Government have already been requested to extend the orders sanction the incentives to those who have undergone Family Planning Operation to the Muuicipal Employees also. You may therefore await receipt of orders of Government in the matter.

With reference to the demand No. 2 I have to inform you that Government have since issued orders extending the benifits of increased rates of Festival Advance to Municipal Empioyees in G. O. Rt. No. 951 M. A., dated 4-5-1977.

Yours faithfully,
Sd/.- N. Eashwarayya,
For Director.

---

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

FAMILY PLANNING PROGRAMME - Adoption of incentives to the Municipal Servants to gear up the Family Planning Programme in all Municipalities and M. C. H. - Orders - Issued

---

HOUSING, MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT DEPARTMENT

G.O. Ms. No. 381 M.A. Dated 17th June, 1977

Read the following:

1) G.O. Ms. No. 943 M. & H, dated 27-9-1976
2) G.O. Ms. No. 373 M. & H, dated 28-3-1977

---

ORDER:

In the orders 1st cited the Government have extended certain incentives and disincentives to the Government Employees to gear up the Fomily Planning Programme in the State In the G. O. 2nd cited, the Government have reviewed the working of the Family Planning Programme and decided that all the disincentives mentioned in the Government order 1st read above be withdrawn A copy of the G. O. Ms. No. 943 M. & H., dated 27-9-1976 deleting the provisions of disincentives as per orders issued in G. O. Ms. No. 373 M. & H., dated 28-3-1977 is enclosed for ready reference.

2. The Municipal Employees have also represented to the Government for the extension of similar benefits. The Government, after careful consideration, have decided that all the incentive schemes under Family Planning Programme accorded to Government Employees from time to time shall mutatis mutandis apply to Municipal Employees including Municipal School Teachers and M. C. H. Employees also.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
N. RAGHAVA,
Joint Secretary to Governor.

Copy of:

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

FAMILY PLANNING PROGRAMME - Adoption of incentives/disincentives to the Government Servants as well as to the general public to gear up the Family Planning Programme in the State-Disincentives-withdrawal - orders Issued.

---

MEDICAL AND HEALTH (D. 2) DEPARTMENT

G. O. Ms. No. 373 M & H, dated 28 March 1977
G.O. Ms. No. 943 M & H, dated 27-9-1976.

---

ORDER:

In the Government order read above, certain incentives and disincentives were indicated in respect of Family Planning Programme. The incentives and disincentives related mostly to Government Servants and those were recommended to be adopted for their employees by Industrial Undertakings, Public Sector undertakings, Local Bodies and other employing instruments.

2. The Government have since reviewed the working of the Family Planning Programme and decided that all the disincentives mentioned in the Government Order read above be withdrawn WITH IMMEDIATE EFFECT. The incentives will however, continue to be in force.

3. The Government also direct that the Departments concerned who have so far issued similar orders in regard to the disincentives should immediately be withdrawn in respect of all employees like Industrial undertakings, Public Sector undertakings, Local Bodies and other employing establishments.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
P. RAMAKRISHNA,
Duputy Secretary to Government.

---

(హాఫ్ మిలియను ఉపాధ్యాయుల కంటిన్యూ ఉత్తర్వు)

PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION, A. P., HYDERABAD.

Rc. No. 382/B2.3/77 Dated 13-7-

Copy of :

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

ELEMENTARY EDUCATION - Half-a-Million Jobs Programme - Teachers appointed during 1973-74 Absorption in regular vacancies-Continuance of posts during 1977-'78-Orders - Issued.

EDUCATION (I) DEPARTMENT

G. O. Ms. No. 730 Dated 12-7-1977

Read the following :

(1) G. O. Ms. No. 143 Education, Dated 7-7-1977.
(2) G. O. Ms. No. 44 Education, Dated 21-1-1976.
(3) G. O. Ms. No. 631 Education, Dated 21-6-1976.
(4) From the Director of School Education Lr. Rc. No. 382-B2-3/77, dated 5-5-1977.

---

ORDER :

In the circumstances reported by the Director of School Education in his letter fourth read above, Government accord sanction to the continuance of 2854 posts of B Ed, Assistants (two thousand eight hundred and fifty four only), and 921 posts of S. G. B. T. teachers (Nine hundred and twenty one only) last continued in the G. O. third read above, for a further period of one year from 1-3-1977 to 28-2-1978.

2. The expenditure shall be debited to the following heads of accountant :

(1) IN RESCEPT OF GOVERNMENT PRIMARY SCHOOLS :

"277-Education - A. Primary Education - MH. 10 - Government Primary Schools - Schemes included in V Five Year Plan - S. H. 01 - Government Primary Schools - 010 - Salaries".

(2) IN RECEPECT OF AIDED SCHOOLS:

"277 - Education - A. Primary Education - M. H. 15 - Assistance to non-Government Primary Schools-Schemes included in the V Five Year Plan - S. H. (01) - teaching grants-090 - Grants - in - aid".

(3) IN RESPECT OF PRIMARY SCHOOLS UNDER LOCAL BODIES :

"277 - Education - A. Primary Education- M. H. -20-Assistance to Local Bodies for Primary Education - Schemes included in the V Five Year Plan - S. H. 01 Teaching grants to Panchayat Samithis-090-Grants-in - aid - S. H (01) - Teaching grants to Municipalities - 090 - Grants-in-aid".

This order issues with the concurrence of Finance and Planning (EE) Department vide their U. O. No. 1841/1387/EE/77-1, Dated 7-7-1977.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

R. V. KRISHNAN,
Joint Secretary to Government.

---

(యస్. డి. యస్. ఉపాధ్యాయుల ఫిక్సేషను ఉత్తర్వు)

GOVERNMENT OF ANDHDA PRADESH
EDUCATION DEPARTMENT.

Memerandum No. 406-E2/77-3 Dated 29-7-1977.

Sub : EDUCATION - National Discipline Scheme Instructors - Absorbed into State Government Service - Fixation of pay - Clarification Issued.

Ref: 1. G.O. Ms. No. 1146 Edn dt. 27-9-1975.
2. G.O. Ms. No. 1005 Edn dt. 30-10-1975
3. From the Director of School Education, Lr. Rc. No. 437 / VI / 76 date 31-1-1976.

---

In the circumstances stated by the Director of School Education, Government authorise the District Educational Officers to fix the pay of Physical Education Teachers (National Fitnee Corpos Instructors / Supervisors) who have been absorbed into State Government service as pre orders issued in the G. O. second cited in the State Scales of pay.

2. The Director of School Education is informed that since the National Fitness Corps employees have been absorbed into State Goverrment service with effect from 1-11-1975, they will be governed by the State Government Rules automatically in respect of leave, increment, festival advance, General Provident Fund etc. from the date of their absorption.

3. This memorandum issues with the concurrece of Finance & Planning (Pen) Department vien their U. O. No. 58777.7 / 1657 / Pen.I / 77-1 dt. 21st July 1977.

P. RAMA KRISHNA,
Deputy Secretary to Government.

---

PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION A. P. HYDERABAD.

L. Dis. No. 14319/G5/75 Date: 11—7—1977

Sub: Education-Secondary-Fixation of pay of Sri B, Bhaskara Rao Unqualified Drawing Master, Z. P. High School, Atchampet.

The Secretary, Zilla Parishad, Guntur is informed that Sri B. Bhaskara Rao. Drawing Teacher, Z. P. High School, Atchampet may be allowed the minimum of the time scale applicable to the post of Drawing Master from time to time i. e. Rs. 80/-prior to 19—3—69 Rs. 96/- from 19—3—69 (with monetary benefit from 1—3—70) and Rs. 250/- from 1—1—74 (monetary benefit from 1—5—75)

B. Sarojini Dasarathram
for Director of School Education.

# రైల్వే కన్సెషనులకు మరికొన్ని సూచనలు

జూలై సంచికలో రైల్వే కన్సెషనులు గురించి కొన్ని వివరాలు యిచ్చాము. అందు కొన్ని వివరాలు సరిగా లేవు. అందుచే మరికొన్ని వివరాలు యిందులో ఇస్తున్నాము. ముందే అన్ని వివరాలు ఇవ్వనందుకు చింతిస్తున్నాం. — సం॥

(1) ఆయా డివిజినల్ కమ్మర్షియల్ సూపరింటెండెంటుగారికి, పాఠశాలనుండి, మేము పలానాచోటునుండి విద్యా యాత్రలకు, ఖమ్మం చుట్టుపట్ల చారిత్రక ప్రదేశములు చూచుటకు వెళ్ళుచున్నాము కాబట్టి, మాకు "టీచర్స్ ఎడ్యుకేషనల్ టూరు కన్సెషన్ సర్టిఫికేట్ బుక్" పంపించమని దరఖాస్తు చేయాలి.

(2) దానితోపాటు స్కూలు రికగ్నిషను కాపీ పై అధికారులచే ధృవపరచినది జత చేయాలి.

(3) సదరు పుస్తకమునకు అయినఖర్చు చెల్లించగలవారము అని వ్రాయాలి.

(4) ఆమోదాలు వచ్చినతరువాత రూ4-60లు ఎం. ఓ. చేసిన, కన్సెషను పుస్తకము పంపెదరు.

(5) లోగడ ప్రకటించినట్లు నల్గురుగాక ఒకరైనా అప్లయి చేయవచ్చు.

# జీవిత చందాదారులు



124 శ్రీ యం. పోతురాజు
సిద్దనకొండూరు, నెల్లూరుజిల్లా



135 శ్రీ యం. వి. శేషయ్య,
కారుమంచి, ప్రకాశంజిల్లా

అందరికీ ధన్యవాదములు.

## గమనిక

1977 ఆగస్టుసంచిక మహాసభల వివరాలతో తక్కువ పేజీలతో వెలువరించడం జరిగింది. 1977 సెప్టెంబరు సంచిక మహాసభల ప్రత్యేక సంచికగా ఎక్కువ పేజీలతో సర్వాంగసుందరంగా వెలువడుతుంది. పాఠకులు, ప్రకటనదార్లు గమనించగోర్తాం. [సం॥]

# ఆధునిక
# మూల్యాంకనా దర్శినీలు

| వివరము | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|
| 2 వ తరగతి | 3-00 | 2-00 |
| 3 వ తరగతి | 4-00 | 2-50 |
| 4 వ తరగతి | 5-00 | 3-00 |
| 5 వ తరగతి | 6-00 | 4-00 |

## ఇతర స్టేషనరీ - పుస్తకములు

| వివరములు | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|
| ప్రోగ్రెస్ కార్డులు (వంద) | 16-00 | 12-00 |
| లీవు రూల్సు | 2-00 | 1-50 |
| పెన్షన్ రూల్సు | 3-00 | 2-50 |
| నెలసరి రివెన్యూ ఫారములు | 5-00 | 3-50 |
| పే బిల్లులు (చిన్నవి) | 5-00 | 3-50 |
| (పెద్దవి) | 10-00 | 7-00 |
| రికార్డు షీట్స్ | 5-00 | 3-50 |
| కంటింజంట్ ఫారాలు | 5-00 | 3-50 |
| న్యూమరికల్ రిటర్నరు | 5-00 | 3-50 |
| స్పెషల్ పే రశీదు పుస్తకం | 5-00 | 3-50 |
| క్యాజుయల్ రిజిష్టరు (చిన్నది) | 1-20 | 0-80 |
| (పెద్దది) | 2-00 | 1-25 |
| అడ్మిషన్ & విత్ డ్రాల్ రిజిష్టరు | | |
| 20 పేజీలు | 1-50 | 1-20 |
| 50 పేజీలు | 3-50 | 3-00 |
| 100 పేజీలు (బౌండు) | 8-00 | 6-00 |
| అక్విటెన్స్ ఫారములు | 5-00 | 3-50 |
| ప్రత్యేక ధరఖాస్తు ఫారములు | 2-50 | 2-00 |

పైకము పూర్తిగా ముందుగానే పంపాలి. వి. పి. పద్ధతి లేదు.
పూర్తిగా పైకం పంపిన వారికి పోస్టు ఖర్చులు ఉచితము.

**పి. వి. పబ్లికేషన్సు**
మాచవరం
విజయవాడ-4

**పి. వి. ఏజన్సీస్**
సనత్‌నగర $\frac{725}{SRT}$
హైదరాబాద్-18

**పి. వి. ఏజన్సీస్**
బెస్త వీధి
రాజమండ్రి-1

**పి. వి. ఏజన్సీస్**
దండువారి వీధి
నెల్లూరు - 1

**పి. వి. ఏజన్సీస్**
దేవాలయం వీధి
నంద్యాల
(కర్నూలు జిల్లా)

**స్కీము:** స్కీము గడువు 15-8-1977 వరకు పొడిగించబడినది. ఇంతవరకు చేరిన అందరికి పేపర్లు పంపబడ్డాయి. స్వయంగా వచ్చినవారు వెంటనే పేపర్లు వెంట తీసుకొనిపోవచ్చును. స్కీము పైకము మాత్రం విజయవాడ అడ్రసుకే పంపాలి.

అడ్రసు: **పి. వి. కేంద్రం మారుతీ నగర్, విజయవాడ-4**

Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. offic Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
*Editor :* M. Venkataratnam